జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, మార్చి 2025 || ఎడిటర్ : మూర్తి సుబ్రహ్మణ్యం




**అమరావతి:** అమరావతిలో 1.32 లక్షల సీట్ల సామర్థ్యంతో భారత్ లోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియానికి ఐసీసీ ఆమోదం తెలిపింది. ఇది 200 ఎకరాల స్పోర్ట్స్ సిటీలో భాగం కానుంది.




# భయం లేని బియ్యం దందా

- పెద్దల జేబుల్లోకి 'పేదల' బియ్యం!
- దేశం దాటుతున్న లక్ష టన్నుల బియ్యం

- అద్దంకి కేంద్రంగా అడ్డగోలు రేషన్ దందా
- కృష్ణపట్నం పోర్టుకు రవాణా
- పోలీసు, సివిల్ సప్లయిస్, ట్రాన్స్‌పోర్టు శాఖలకు నెలవారీ మామూళ్లు
- రేషన్ దందాకు ఆయనే 'సారథి'
- ఇసుక, మట్టి, క్వారీల దందాకూ ఆయనదే సారథ్యం?
- ఆయనకు ఓ మంత్రిగారి ఆశీస్సులు
- కొత్తగా దందాలోకి ఓ సీనియర్ జర్నలిస్టు?
- రంగంలోకి ఆయన మిత్రుడు
- మూడు ఏరియాల్లో ఆయనదే పెత్తనం
- నెల్లూరు, ఒంగోలు, అద్దంకి, పరుచూరు, బాపట్ల, చీరాల, రేపల్లె, పల్నాడు జిల్లాల నుంచి ఎగుమతులు?
- గుజరాత్ పోర్టుకూ తరలివెళుతున్న రేషన్ బియ్యం
- ఎమ్మెల్యేలకు 25 లక్షలు సమర్పణ?
- గత వైసీపీ జమానాలో 8 లక్షల మామూళ్లు
- చీరాల ప్రముఖుడికి రెండు నెలల అడ్వాన్సు?
- కూటమి ఇమేజీకి తమ్ముళ్ల డ్యామేజీ
- పాలిషింగ్ కోసం ఒంగోలు, అద్దంకిలో లీజుకు రైస్ మిల్లులు
- బాబు ఆదేశాలు బేఖాతర్

(మూర్తి సుబ్రహ్మణ్యం)

మహానాడు ఫోకస్

"పార్టీకి మచ్చ తెచ్చే పనులు చేయవద్దు. వారి వల్ల పార్టీకి నష్టం కలిగితే సహించేది లేదు. వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం. మీ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోండి. మిమ్మల్ని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలన్నదే నా ప్రయత్నం. కానీ మీరు వన్‌టైమ్ ఎమ్మెల్యేగా ఉండాలనుకుంటే మీ ఇష్టం. కానీ పార్టీకి నష్టం చేస్తే మాత్రం సహించేది లేదు. వైసీపీ అలా చేస్తేనే మనం అధికారంలోకి వచ్చామన్న విషయాన్ని మర్చిపోవద్దు. మనం ప్రజలకు జవాబుదారులం. ప్రజల్లో చెడ్డపేరు వస్తే నేను వారిని వదిలేసేందుకు సైతం సిద్ధం. కాబట్టి మీరంతా జనంలో ఉండండి. వారి సమస్యలు పరిష్కరించండి. అంతేగానీ సెటిల్‌మెంట్లు, అక్రమ వ్యాపారాల జోలికి వెళ్లకండి. ఇసుక జోలికి అసలు వెళ్లకండి"- ఇది తన పార్టీ ఎమ్మెల్యేలకు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు తరచూ చెప్పే హితోక్తులు, చేసే హెచ్చరికలు. కానీ వాటిని తమ్ముళ్లు బేఖాతరు చేస్తున్నారు. రేషన్ బియ్యం దందానే అందుకు నిలువెత్తు నిదర్శనం.

అది పేదల కడుపునింపే బియ్యం. దివంగత మహానేత ఎన్టీఆర్ ఉమ్మడి రాష్ట్ర పేదలకు ఇచ్చిన వరం. ఇప్పుడది అష్టావక్రరూపు దాల్చి.. ముడుపులు మూటకట్టుకుని పల్లె, పట్టణాల మీదగా.. ఏకంగా దేశాలే దాటుతోంది. ఒక్క ఉమ్మడి గుంటూరు-ప్రకాశం జిల్లాల నుంచి నెలకు లక్ష టన్నుల బియ్యం దాటుతోందంటే.. పెద్ద గద్దల రెక్కలు ఎంత బలంగా ఉన్నాయో చెప్పనక్కర్లేదు. ఇందులో అధికారల పార్టీ ఎమ్మెల్యేలు, అధికారులు, మీడియా అంతా భాగస్వాములే.

కృష్ణపట్నం, గుజరాత్ పోర్టులకు నిర్భయంగా వెళుతున్న ఈ రేషన్ బియ్యం దందాను, అడ్డుకునే మొనగాడే కరవయ్యారు. కారణం.. ఎవరి వాటాలు వారికి వెళ్లటమే! అద్దంకి కేంద్రంగా జరుగుతున్న ఈ దందాకు ఓ రాష్ట్ర స్థాయి కీలక నేత అనుచరుడే, 'సారథి' అన్నది బహిరంగంగా వినిపిస్తున్న ఆరోపణ. ఇసుక, బుసుక, మట్టి, క్వారీరాళ్ల రవాణా.. ఒకటేమిటి? సర్వవ్యాపారాలకు ఆయనే 'సారథి' అన్నది, కూటమిలో ఓపెన్‌టాక్. ఇప్పటిదాకా క్వారీ దందాలో తెరవెనుక కింగ్‌మేకర్‌గా ఉన్న ఈయన కన్ను ఇప్పుడు బియ్యంపైనా పడిందట. అద్దంకి అడ్డాగా జరుగుతున్న ఈ దందా అసలు స్వరూపమిది!

కొద్దినెలల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టుకెళ్లి.. 'సీజ్ ద షిప్' అన్న డైలాగ్ ఇప్పటికీ అందరికీ గుర్తే. షిప్పుల్లో లక్షల టన్నుల రేషన్‌బియ్యం దక్షిణాఫ్రికాకు తరలివెళుతున్న నేపథ్యంలో, ఆకస్మిక తనిఖీకి వెళ్లిన పవన్.. స్వయంగా చూసిన దందా అది. ఫలితంగా పవన్ కల్యాణ్ పుణ్యాన ఒకనెల మాత్రం రేషన్ దందాకు బ్రేకు పడింది. మళ్లీ తర్వాత 'మామూలే'. విచిత్రంగా ఈ నిర్బంధాల వల్ల అక్రమార్కుల రేటు పెరిగింది. బిజినెస్ బాగా టైట్ అయినందున మామూలు రేట్లు కూడా పెంచేశారట.

నిజానికి ఈ బియ్యం దందా.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ నియోజకవర్గం నుంచి వెళ్లే ఎమ్మెల్యేకు నెలకు 5 నుంచి 8 లక్షలు సమర్పించుకునేవారట. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని 15 నుంచి ఇప్పుడు ఏకంగా 25 లక్షలకు పెంచేశారట. ఖర్చులు పెరిగాయి కదా? అందుకన్నమాట! చీరాలకు చెందిన ఓ అధికార పార్టీ ప్రముఖుడికి అయితే ఏకంగా రెండునెలల అడ్వాన్సు కూడా, పువ్వులో మిగతా.. 2లో

## ఇదీ లెక్క!

రేషన్‌షాపులో చాలామంది బియ్యం తీసుకోరన్నది మనం మనషులం అన్నంత నిజం. దానితో డీలర్లు వారికి కిలోకు 10 రూపాయల చొప్పున నగదు చెల్లించి, ఆ బియ్యాన్ని తమ వద్ద ఉంచుంటారు. దానిని రేషన్ మాఫియా.. డీలర్ల నుంచి కిలోకు 15 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తుంది. దానిని రైసుమిల్లుల్లో పాలిషింగ్ చేయించి, కిలోకు 75 రూపాయల చొప్పున ఆఫ్రికా దేశాలకు అమ్ముతుంటుంది. ఇవి కృష్ణపట్నం, గుజరాత్ పోర్టు ద్వారా చేరుతున్నాయన్నది బహిరంగ రహస్యం.



సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం! 05




తమిళనాడులో జనసేన! 03




ఈ నెల 31 లోపు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించండి 03



చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం 03



అందరి చూపు మిషన్ ఆంధ్ర@2025 పైనే... 06

# 9 నెలల్లో ఉద్యోగులకు రూ.7230 కోట్ల బకాయిలు విడుదల

- గత ప్రభుత్వం రూ.20,637 కోట్ల బకాయిలు పెట్టేసింది
- ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమే
- అందుకే ఇబ్బందులున్నా వారి బకాయిలు విడుదల చేశాం
- సౌలభ్యాన్ని బట్టి మిగిలిన బకాయిలు విడుదల చేస్తాం
- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడి
- పీ4లో ఉద్యోగ కుటుంబాలు భాగస్వామ్యం కావాలని పిలుపు
- ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం ఉండేలా చూడాలని ఆదేశం




**అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గత ప్రభుత్వం చెల్లించకుండా ఎగ్గొట్టిన బకాయిల్లో రూ.7230 కోట్లు బకాయిలు ప్రస్తుతం విడుదల చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇప్పటికే రూ.1,030 కోట్లు విడుదల చేశామని, తాజాగా ఇప్పుడు మరో రూ.6200 కోట్లు విడుదల చేశామని ఆయన గుర్తు చేశారు.

సచివాలయంలో జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన పీ4 కార్యక్రమం గురించి జరిగిన సమీక్ష సందర్భంగా సీఎం ఈ విషయాలు వెల్లడించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారికి న్యాయంగా అందాల్సిన అలవెన్సులు అందించకుండా గత ప్రభుత్వం ఏకంగా రూ.20,637 కోట్లు ఎగ్గొట్టి బకాయిలు పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగులకు ఆ బకాయిల్లో కొంత చెల్లించామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగులకు వారి బకాయిలు విడుదల చేస్తున్నామని చెప్పారు.

మిగిలిన బకాయిలు కూడా వెసులుబాటును బట్టి విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ల డానికి చొరవ తీసుకోవాలన్నారు. పీ4 కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా మిగతా.. 2లో



## పనిమంతుడు 'పెమ్మసాని'!

- 'గుంటూరు పార్లమెంటు'కు వరుస వంతెనలు మంజూరు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ. 1263.79 కోట్లను సేకరించిన ఎంపీ
- నంబూరు - మంగళగిరి వద్ద ఆర్వోబీ మంజూరు
- 4 వరుసల ఆర్వోబీకి రూ.129.18 కోట్ల కేటాయింపు
- ఖర్చులను పూర్తిగా భరించనున్న కేంద్ర ప్రభుత్వం
- ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి దోహదపడనున్న ఆర్వోబీ
- మంత్రి లోకేష్ ప్రతిపాదనను మంజూరు చేయించిన పెమ్మసాని
- పెమ్మసాని తీసుకొచ్చిన ఐదో వంతెనగా గుర్తింపు

7లో




## 50 వేల మందికి డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ

- మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిస్కో- ఏపీఎస్ఎస్ డీసీ ఎంఓయు

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షాన ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల మిగతా.. 2లో

# సిస్కో.. ఇప్పాల.. ఒక లోకేష్!

- లోకేష్‌ను కలిసిన జగనాభిమాని ఇప్పాల రవీందర్‌రెడ్డి
- సిస్కో బృందంలో కీలక సభ్యుడిగా వచ్చిన ఇప్పాల
- ఆ విషయం తెలియని లోకేష్
- గతంలో లోకేష్, బాబుపై అసభ్యకర పోస్టులు పెట్టిన ఇప్పాల
- వారి వ్యక్తిగత జీవితంపై బురదచల్లిన వైనం
- కమ్మవారిపైనా బురదచల్లిన ఇప్పాల
- ఇప్పుడు ఇప్పాల లోకేష్ దగ్గర ప్రత్యక్షం కావడంపై లొల్లి
- సోషల్‌మీడియాలో విరుచుకుపడిన పసుపు సైన్యం
- దానితో దిద్దుబాటుకు దిగిన లోకేష్ ఆఫీసు
- సిస్కో ప్రాజెక్టు నుంచి ఇప్పాలను తప్పించాలని కంపెనీకి లోకేష్ ఓఎస్డీ మెయిల్
- లోకేష్, బాబు, గంటాపై నాటి ఉప్పాల పోస్టులను మళ్లీ వైరల్ చేస్తున్న పసుపు దళాలు
- ఉదయం ఉధృతమై సాయంత్రానికి సర్దుకున్న ఉప్పాల సెగ



(సుబ్బు)

ఏపీలో సీఎం చంద్రబాబునాయుడు కంటే.. మంత్రి, యువనేత లోకేష్ అపాయింట్‌మెంట్ చాలాకష్టం. ఎందుకంటే పార్టీ-ప్రభుత్వ వ్యవహారాలు చక్కబెట్టేది ఆయనే కాబట్టి. పైగా టీడీపీకి ఉత్తరాధికారి కూడా! మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, సీనియర్ జర్నలిస్టులు. ఇలా ఎవరైనా ఆయన అపాయింట్‌మెంట్ కోసం, నెలల తరబడి మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, మార్చి 2025 ||

# భయం లేని బియ్యం దందా

మొదటి పేజీ తరువాయి..
పెట్టి అప్పగించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇక రేషన్ బియ్యం డీలర్లకు కిలో బియ్యానికి 15 రూపాయల చెల్లించి బియ్యం తీసుకుంటుండగా..ఆ రేషన్ డీలర్లు వినియోగ దారుడికి, కిలోకు 10 రూపాయల చొప్పున చెల్లిస్తున్నారు. అంటే 5 రూపాయల లాభంతో రేషన్ డీలర్లు, రేషన్ మాఫియాకు బియ్యం అమ్ముతున్నారన్న మాట. వాటిని రైస్‌మిల్లుల్లో పాలిషింగ్ పెట్టి లారీల ద్వారా కృష్ణపట్నం,

## ఎవరి మామూళ్లు ఎంతంటే..

మరి ఒక బియ్యం లారీ రేషన్‌డీ లర్ల నుంచి మిల్లుకు.. అక్కడి నుంచి పోర్టుకు తరలించాలంటే మామూలు యవ్వారం కాదు. దానికి చాలా ధైర్యం ఉండాలి. యంత్రాంగం ఉండాలి. దానికిమించి.. అధికారుల జేబులు నింపే తెలివి ఉండాలి. ఆ ప్రకారంగా బియ్యం లారీలు వెళ్లే నియోజకవర్గంలోని ఎమ్మెల్యేకు నెలకు 25 లక్షలు, సీఐకి నెలకు 50 వేలు, విజిలెన్స్‌కు 50 వేలు సమర్పించుకోవాల్సి ఉంటుంది. ఇక ఒక్కో చెక్‌పోస్టుకు లారీకి 500 రూపాయలు ముడుపులు సరేసరి. సివిల్ సప్లయ్ అధికారుల ద్వారా జిల్లాల్లోని కీలక అధికారికి, నెలకు 10 లక్షలు సమర్పించుకోక తప్పదు. ఇక వీరు కాకుండా జిల్లాల్లో చిన్నా చితకా పత్రికలు, యూట్యూబ్ చానెళ్ల నుంచి.. జిల్లా స్థాయి రిపోర్టర్లకూ యాడ్స్ పేరుతో మామూళ్లు సమర్పించుకోవలసిందే. ఆ రకంగా కిలోబియ్యం 15 రూపాయలకు కొంటున్న బియ్యం మాఫియాకు.. ఈ ఖర్చులన్నీ పోను, కిలోకి 30 నుంచి 40 రూపాయలు మిగులుతాయన్నమాట.

గుజరాత్ పోర్టుకు తరలిస్తారు. నెల్లూరు, ఒంగోలు, బాపట్ల, చీరాల, అద్దంకి, పరుచూరు, దర్శి, యర్రగొండ పాలెం, సంతనూతలపాడు, కనిగిరి, వినుకొండ ప్రాంతాల్లో సేకరించే బియ్యాన్ని కృష్ణపట్నం పోర్టుకు తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇక గుంటూరు, రేపల్లె, చిలకలూరిపేట సహా పల్నాడు నుంచి సేకరించే బియ్యాన్ని, గుజరాత్ పోర్టుకు తరలిస్తున్నట్లు సమాచారం. ఈ లారీలు చెక్ పోస్టు దాటాలంటే, ఒక్కో లారీకి 500 రూపాయల మామూళ్లు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. వీటిని పాలిషింగ్ పెట్టేందుకు ఏకంగా రెండు రైస్‌మిల్లులనే లీజుకు తీసుకున్నారంటే.. పేదల బియ్యంపై పెద్ద గద్దలు ఏ స్థాయిలో వాలిపోయాయో, ఈ దందాతో నెలకు ఎన్ని కోట్ల రూపాయలు వెనుకేసుకుంటున్నారో స్పష్టమవుతోంది.

ఇక ఈ దందాకు కర్త కర్మ క్రియ.. అద్దంకి చెందిన ఓ రాష్ట్రస్థాయి కీలకనేత 'ఆత్మ' అన్న ప్రచారం జరుగుతోంది. ఈ 'ఆత్మ' 'సారథి'గా ఉంటూ రేషన్ బియ్యం దందాను నడిపిస్తున్నారని, గతంలో తమకు బియ్యం ఇవ్వని వారిని, ఇప్పుడు బెదిరించి తీసుకుంటున్నారన్న విమర్శ సొంత పార్టీలోనే వినిపిస్తోంది. అద్దంకి కేంద్రంగా జరుగుతున్న ఇసుక, బుసుక, మట్టి, క్వారీ రాళ్ల ఎగుమతుల దందాకు సైతం ఆయనే 'సారథి' అన్నది చాలాకాలం నుంచి వినిపిస్తున్న ఆరోపణ.









జాతీయ రహదారి నిర్మాణాలకు అవసరమయ్యే గ్రావెల్ సరఫరాకూ ఆయనే 'సారథి' అన్నది టీడీపీలోని మరో వర్గం ఆరోపణ. క్వారీరాళ్ల ఎగుమతులు కావాలంటే, ఆయనకు కప్పం కట్టాల్సిందేనట. పక్క నియోజకవర్గంలోని మరో అధికార పార్టీ ప్రముఖుడు కూడా, చాలాకాలం నుంచి ఈ దందాలో నిష్ణాతుడిగా ఉన్నారన్నది మరో విమర్శ.

కాగా కొత్తగా ఈ దందాలోకి ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజ కీయాలను శాసించి, వారికి అనధికార సలహాదారుగా ఉన్న ఓ సీనియర్ జర్నలిస్టు ప్రవేశించారన్న చర్చ జరుగుతోంది. జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే సదరు జర్నలిస్టు, ఆ జిల్లాలోని టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలతోపాటు, కొందరు వైసీపీ నేతలతోనూ అత్యంత సన్నిహితంగా ఉంటారన్న పేరుంది. ఆయన మిత్రుడి ద్వారా చీరాల, బాపట్ల నుంచి రేషన్‌బియ్యం సేకరించి మాఫియాకు అమ్ము తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఇవిగో రైస్‌మిల్లులు..

ఉమ్మడి గుంటూరు–ప్రకాశం జిల్లాల్లో రేషన్‌డీలర్ల నుంచి సేకరించే రేషన్ బియ్యాన్ని.. రైస్‌మిల్లులలో పాలిషింగ్ పెట్టించి, దేశం దాటిస్తున్నారు. ఈ క్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గం మద్దిపాడు గ్రామంలో ఓ పదిరోజుల క్రితం, ఒక రైస్ మిల్లును లీజుకు తీసుకున్నారు.

అంతకుముందు ఇంకొల్లు, సంతమాగులూరులో రెండు మిల్లులను లీజుకు తీసుకుని, అక్కడి నుంచే కృష్ణపట్నం పోర్టుకు తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

గోదావరి జిల్లాల్లో కాకినాడ, రాజమండ్రి ప్రాంతాల్లో కూడా ఇదే మాదిరిగా .. రైస్ మాఫియా మిల్లులను లీజుకు తీసుకుని, పాలిషింగ్ చేసిన బియ్యాన్ని పోర్టుకు చేరుస్తున్నారన్నది బహిరంగ రహస్యమే.

## కృష్ణపట్నం పోర్టు దగ్గర తనిఖీలు కృష్ణార్పణం!

కృష్ణపట్నం పోర్టు కోస్తాలో ఉన్న కీలకమైన రవాణా కేంద్రం. ప్రస్తుతం ఈ పోర్టు అదానీ స్వాధీనంలో ఉన్న విషయం తెలిసిందే.గతంలో ఇక్కడ నుంచే కంటైనర్లు వెళ్లేవి. ఇప్పుడు అది అదానీ చేతుల్లోకి వెళ్లిన తర్వాత బ్రేక్ బల్క్ ఎక్స్‌పోర్టును మాత్రమే అనుమతిస్తున్నారు. కంటైనర్లు కావాలంటే చెన్నైకు పంపించాల్సిందే. కాగా చీమకుర్తి, బల్లికురువ, మార్టూరు, పరుచూరు, అద్దంకి ప్రాంతాల్లోని గ్రానైట్ కంపెనీలు తవ్వే రాళ్లన్నీ.. కృష్ణపట్నం పోర్టు నుంచే ఎగుమతి అవుతుంటాయి. బిల్లులు లేకుండా కొన్ని, ఒకే బిల్లుతో మరికొన్ని ఇక్కడ నుంచి రవాణా అవుతున్నాయన్నది బహిరంగ రహస్యమే.

ఈ పోర్టు నుంచే చాలాకాలం నుంచి రేషన్ బియ్యం కూడా ఎగుమతి అవుతోంది. వైసీపీ హయాంలో ఇసుక కూడా ఈ పోర్టు నుంచే అక్రమ రవాణా అయ్యేదన్న ఆరోపణలుండేవి. సహజంగా పోర్టు యాజమాన్యమే కస్టమ్స్ విభాగానికి వేతనాలు, భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తుంటుంది. కాబట్టి సహజంగా పోర్టు యాజమాన్యంతో కస్టమ్స్ సిబ్బంది సఖ్యతగానే ఉంటారు. పోర్టు లోపల రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని పోలీసుల జోక్యం తక్కువ. వారంతా బయటనే ఉండాలి. ఈ క్రమంలో పూర్తి ప్రైవేటు స్వాధీనంలో ఉండే కృష్ణపట్నం పోర్టులో జరుగుతున్న వ్యవహారాలపై ప్రభుత్వ జోక్యం తక్కువ కావడం, అక్రమార్కులకు వరంగా పరిణమించింది.





# 50 వేల మందికి డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ

మొదటి పేజీ తరువాయి..
ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది.

ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది.

నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం.

ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో నెట్‌కాడ్ పోర్టల్ ద్వారా స్వీయ–అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది.

విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్వీయ–అభ్యసన (సెల్ఫ్ లెర్నింగ్) కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థులను ప్రోత్సహించడం ముఖ్యోద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటిషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది.

ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. ఐటి కెరీర్ లో యువతులకు మద్దతు నిచ్చే ఉమెన్ రాక్ ఐటీ, అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్దతునిచ్చే ఫైండ్ యువర్‌సెల్ఫ్ ఇన్ ది ఫ్యూచర్ వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సిఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది.

ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ దేద్రిచ్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ హరీష్ కృష్ణన్, సేల్స్ బిజినెస్ డెవలప్ మెంట్ డైరెక్టర్ కె.వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# 9 నెలల్లో ఉద్యోగులకు రూ.7230 కోట్ల బకాయిలు విడుదల

మొదటి పేజీ తరువాయి..
భాగస్వామ్యం కావాలని కోరారు. ఉద్యోగుల కుటుంబాలు కూడా తమకు చేతనై నంతలో ఒక పేద కుటుంబాన్ని పైకి తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. ఈ ప్రభుత్వం అందరిదీ అందరి సంక్షేమం కొరకు పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు.

సమాజంలో 10 శాతం ఉన్నతంగా ఉన్న సంపన్న వర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం నిరుపేద కుటుంబాలను స్వచ్ఛందంగా దత్తత తీసుకుని వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలన్నారు. దీనికోసం ఉగాది రోజులు ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త ఉండేలా చేయాలన్నదే తమ ఆశయమన్నారు ఇందులో భాగంగా వన్ ఫ్యామిలీ ఒన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు.

### ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం

రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఉండేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్ని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి కుటుంబానికి రెండు లేదా మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్దేశించామన్ని దీన్ని సాధించే దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన డేటా అందుబాటులో ఉందని, ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని జిల్లా కలెక్టర్లు నిజంగా ఇల్లు, ఇంటి స్థలం లేని కుటుంబాలు ఏవి అనేవి గుర్తించి నిజమైన అర్హులకు ఇంటి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఎవ్వరికీ కూడా ఇల్లు లేదనే సమస్యే లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పురపాలక శాఖ పట్టణాల్లో ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు అందించే లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, గ్రామాల్లో కూడా ఐదు దశల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని సంకల్పించామన్నారు. దీనికోసం రూ.55వేల కోట్లు అవసరమని అది సాధించేలా కూడా 64 ప్రాజెక్టుఉ రూపొందించామన్నారు. జిల్లాల్లో జరుగుతున్న అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. అది ఎలాంటి ప్రాజెక్టు అయినా సరే అది పెండింగులో పడకుండా పూర్తి చేయాలన్నారు.

### ప్రతి ఇంటికీ ఇంటర్నెట్

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఫైబర్‌నెట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి కనెక్టివిటీ సదుపాయం ఉండేలా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి పల్లెకు కూడా రహదారి సదుపాయం, కనెక్టివిటీ తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదని ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలన్నారు.


### వడ్డెరలకు క్వారీలు

రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గాలకు క్వారీలు ఇవ్వాలని సంకల్పించామని సీఎం తెలిపారు. అది వాళ్ల కుల వృత్తి కాబట్టి ఆ సామాజిక వర్గానికి క్వారీలు ఇస్తే వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించామని, అవి సక్రమంగా అమలవుతున్నాయో లేదో అధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే మత్స్య కారులకు చెరువుల్లో చేపలు పెంచుకునే సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుని వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహదపడతామన్నారు.

చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇచ్చామని అది వారికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. చేతివృత్తులు, హస్తకళలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నారు.

### జనాభా పెరగాలి

రాష్ట్రంలో జనాభా పెరగాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1.5శాతం ఫెర్టిలిటీ రేట్ ఉందని, రాబోయే ఏడెనిమిదేళ్లలో పాపులేషన్ తిరోగమనం పట్టనుందని, ఇది అందరూ గుర్తుంచుకోవా లన్నారు. ఉత్తరాది రాష్ట్రంలో జనాభా పెరుగుతుండగా దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గుముఖం పట్టనుందని చెప్పారు. జనాభా నిర్వహణ కూడా చాలా కీలకాంశమన్నారు. అన్ని వర్క్ ప్లేసుల్లో చైల్డ్ కేర్‌సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.




బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు రియల్ టైమ్‌లో జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీ4 అనేది గేమ్ ఛేంజర్‌గా మారనుందన్నారు. 77 శాతం పెట్టుబడులు ప్రైవేటు రంగం నుంచే రాబోతోందని, ప్రైవేటు రంగం పెట్టుబడుల ద్వారా సంపద సృష్టించడమే కాకుండా సంక్షేమాన్ని కూడా చేపట్టబోతున్నామన్నారు. సమాజం మనకు ఎంతో ఇచ్చిందని సమాజానికి మనం కూడా ఎంతో కొంత తిరిగివ్వాలన్నారు. ఇది మనందరి బాధ్యతని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# సిస్కో.. ఇప్పాల.. ఒక లోకేష్!

మొదటి పేజీ తరువాయి..
వేచిచూడాల్సిందే. అదే బాబు గారయితే.. వెళ్లే సమయంలోనో, వచ్చే సమయంలోనో కలసే 'దర్మదర్శనాని'కి వీలుంటుంది. అక్కడే నిలబడి మాట్లాడి, వీలైతే ఒక ఫొటో తీసుకుని పోవాలి. అప్పట్లో మాదిరిగా కూర్చుని నింపాదిగా మాట్లాడే రోజులు పోయాయి.

కానీ లోకేష్ అపాయింట్‌మెంట్ సిస్టమ్ భిన్నంగా, కార్పొరేట్ స్టైల్లో ఉంటుంది. అపాయింట్‌మెంట్ తీసుకున్న వారి కారు నెంబరు తీసుకుంటారు. పది నిమిషాల ముందే ఎక్కడున్నారని వాకబుచేస్తారు. వచ్చిన తర్వాత కాఫీ, బిస్కట్లు ఇచ్చి సకల మర్యాదలు చేస్తారు. సమయపాలనలో లోకేష్‌కు మంచిపేరు. తండ్రిగా ఎక్కువసేపు వెయిటింగ్ చేయించకుండా, వచ్చిన వారు సూటు వేసుకున్నారా? లేక మామూలు డ్రస్సు వేసుకున్నారా అని చూడరు. అపాయింట్‌మెంట్ అంటే అపాయింట్‌మెంటే. ఠంచనుగా ఇచ్చిన సమయానికి వచ్చే లోకేష్ కూడా..చక్కగా అన్ని విషయాలూ మాట్లాడి, విజిటింగ్ కార్డు ఒకటిచ్చి ఫొటోలు దిగుతారు. ఇదీ.. బాబు అండ్ లోకేష్ అపాయింట్‌మెంట్ వ్యవస్థ కథా కమామిషు!

మరి అంత ఆచితూచి అపాయింట్‌మెంట్ ఇచ్చే లోకేష్– ఆయన ఆఫీసు.. జగనాభిమాని, అదే లోకేష్– బాబు– గంటా శ్రీనివాస్– కమ్మకులంపై ఇష్టారీతిన, వ్యక్తిత్వహననం చేసిన ఇప్పాల రవీందర్‌రెడ్డి అనే వైసీపీ సోషల్‌మీడియా యాక్టివిస్టుకు అపాయింట్‌మెంట్ ఎలా ఇచ్చారు? అతగాడున్న బృందంతో కలసి ఫొటో ఎలా దిగారు? పార్టీ కోసం రాళ్లెత్తిన కార్యకర్త కూలీలు, నాయకులకు ఇవ్వని అపాయింట్ మెంట్.. తనను అత్యంత దారుణంగా తిట్టిపోసిన ఇప్పాలకు ఎలా ఇచ్చారు? అంటే మీరూ మీరూ ఒకటేనా? మేమేనా పనికిమాలిన వాళ్లం? ఇదేం బలిపశువుల రాజకీయం?.. ఇదీ ఉదయం నుంచి సోషల్ మీడియాలో లోకేష్–ఇప్పాల ఫొటోలపై పసుపుసైనికుల అక్షర గర్జన.

అయితే అసలేం జరిగింది..? ఎవరీ ఇప్పాల రవీందర్‌రెడ్డి? ఇతగాడు లోకేష్‌ను ఎందుకు కలిశాడు? ఎలా కలిశాడు? దానిపై పసుపు సైనికులు ఎందుకు పళ్లు నూరుతున్నారు? ఆ తర్వాత ఎలా సర్దుకున్నారో ఓసారి



Ravindra Reddy Ippala
4 d ·


100% నమ్మకంతో చెప్తున్నా ఈ ఎన్నికల రిజల్ట్స్ తో జగన్ అన్న గెలుపే కాదు, చంద్రబాబు ని నమ్ముకుని పందాలు కాసిన కమ్మ కమ్యునిటీ మొత్తం ఆర్థికంగా దివాలా తీయటం ఖాయం.. ఈ విషయంలో జగన్ అన్న గెలుపే కాదు, ఆయన వ్యతిరేక వర్గం మొత్తం పందాలు తో కమ్మని రాజాలా దివాలా తీయటం ఖాయం.

చూద్దాం.

సిస్కో కంపెనీ ప్రతినిధులు మంత్రి లోకేష్‌తో భేటీ అయ్యారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వం–సిస్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సందర్భంగా సహజంగానే మంత్రి–కంపెనీ ప్రతినిధులు ఒక ఫొటో దిగుతారు. దానిని పీఆర్‌ఓ మీడియాకు విడుదల చేస్తారు. ఇప్పుడు కూడా సరిగ్గా అదే జరిగింది. అంతవరకూ బాగానే ఉంది.

కానీ లోకేష్‌ను కలిలిన సిస్కో ప్రతినిధి బృందంలో మాజీ సీఎం జగన్ వీరాభిమాని, వైసీపీ సోషల్‌మీడియాలో చురుకుగా ఉండే ఇప్పాల ర వీందర్‌రెడ్డి అనే జగనాభిమాని ఉండటం, పసుపు సైనికులకు ఎక్కడో మండేందుకు కారణమయింది. ఇంకేముంది? గతంలో బాబు–లోకేష్–గంటా వ్యక్తిగత జీవితాలపై బురదచల్లుతూ ఇదే ఇప్పాల పెట్టిన పోస్టులను, సోషల్‌మీడియాలో వైరల్ చేశారు.

పార్టీ కోసం పనిచేసే వారికి ఇవ్వని అపాయింట్‌మెంట్లు పార్టీని తిట్టిన వాడికి ఎలా ఇస్తారు? చివరకు మీరూ మీరూ ఒకటే.. ఊళ్లలో రోడ్లమీద పార్టీ కోసం వేరే పార్టీవాళ్లతో కొట్టుకుని చచ్చే మేమే పిచ్చోళ్లమా? ఇదేం రాజకీయం? మీకు వాళ్లే ముఖ్యమా? అని తమ్ముళ్లు



Ravindra Ippala
10 August 2015 · Bangalore ·

అధికారం కోసం మూఢనమ్మకాలు నమ్మి... క్షుద్ర పూజలు, ముసలి వయసులో కన్నెపిల్లల్ని పెళ్ళి చేసుకొని పాడు చెయ్యటం, కుల విద్వేషాలు రెచ్చగొట్టటం, ప్యాకని పెంచి పోషించటం.... సినిమాల్లో ఉన్నప్పుడు కథానాయకల్ని పాడుచేసి కడుపు చెయ్యటం, జూనియర్ ఆర్టిస్టుల సామాన్లు ఎత్తుకుపోవటం... పోలికలుని బట్టి ఎవరికి పుట్టాడో తెలిసినా చెప్పుకోలేని వైనం... డజను మంది సంతానం ఉన్నా కూడు పెట్టేఅవాడు లేక ముసలి వయసులో రంకు సాగించటం... ఇలాంటి నీచపు పనులు చేసినోడు జాతీయ నాయకుడా???? ఇలాంటి ముసలి వెధవ ప్రధాని అయ్యే అవకాశం ఉందని ప(పి)చ్చ మీడియా చెప్పినప్పుడు... జగన్ కి అవకాశం ఉందని వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పటంలో ఏం తప్పులేదు... జగన్ అన్న కి అన్ని అర్హతలు ఉన్నాయి...

117 · 9 Comments 2 Shares

అగ్గిరాముళ్లయ్యారు. ఈ వీరావేశం అంతా సోషల్‌మీడియాలో సాయంత్రం వరకూ విజయవంతంగా నడిచింది.

జరుగుతున్న నష్టాన్ని గ్రహించిన లోకేష్ ఆఫీసు దిద్దుబాటుకు దిగింది. సదరు ఇప్పాల రవీందర్‌రెడ్డిని సిస్కో ఏపీ వ్యవహారాల నుంచి తప్పించాలని కోరుతూ, ఆగమేఘాలపై లోకేష్ ఓఎస్డీ చైతన్య పేరుతో మెయిల్ వెళ్లింది. అతనిని ప్రతినిధి బృందంలో చేర్చినందుకు నిరసన వ్యక్తం చేసింది. ఈలోగా అసలు ప్రతినిధి బృందంలో సదరు ఇప్పాల పేరు లేనేలేదని, మరి ఎవరి ప్రమేయంతో అతగాడు లోకేష్‌ను కలిశాడన్న మరో చర్చకు తెరలేచింది.

అయితే ఇక్కడ తెలుసుకోవలసిన అంశం ఒకటి ఉంది. సహజంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వద్ద అపాయింట్‌మెంట్ తీసుకుని వెళ్లే క్రమంలో.. వన్ ప్లస్ ఫైవ్ అనో, వన్ ప్లస్ త్రీ అనో చెప్పి అనుమతి స్తారు. అంటే ఎవరైతే ముఖ్య వ్యక్తి ఉంటారో అతని పేరు, కారు నెంబరు మాత్రమే అందులో ఉంటుంది. మిగిలిన వారి పేర్లు సహజంగా ఎవరూ అడగరు. వారంతా ఆ ముఖ్యమైన వ్యక్తి వెనుక వెళతారు. ఇది సహజంగా జరిగే అపాయింట్‌మెంట్ ప్రక్రియ.

సిస్కో ప్రతినిధి బృందంలో వచ్చిన ఇప్పాలదీ సరిగ్గా అదే పద్ధతి. ఆయనేమీ లోకేష్ దగ్గర సింగిల్‌గా అపాయింట్‌మెంట్ తీసుకుని వస్తే, అందుకు లోకేష్ నిస్సందేహంగా విమర్శలకు అర్హులయ్యేవారు. కానీ ఇప్పాల వచ్చింది సిస్కో ప్రతినిధి బృందం సభ్యుడిగా మాత్రమే. కాబట్టి తన వ్యక్తిగత జీవితంపై మరక వేసేలా పోస్టులు పెట్టిన ఆ ఇప్పాల ఎవరో.. లోకేష్‌కు ఎట్టి పరిస్థితుల్లో తెలిసే అవకాశం లేదు. నిజంగా తెలిస్తే ఎవరైనా అపాయింట్‌మెంట్ ఇస్తారా? అన్న వాదన మరో పసుపు దళాలది.

సాయంత్రానికి ఈ వాదన బాగా బలంలో పార్టీ వర్గాల్లోకి వెళ్లింది. ఫలితంగా.. అవును కదా? తనను తిట్టిన ఆ ఇప్పాలనే, ఈ ఇప్పాల అని ఆ క్షణంలో తెలిసినా.. లోకేష్ ఉగ్రరూపం దాల్చేవాడు కదా? కాబట్టి.. తనకు సంబంధం లేని వ్యవహారాన్ని ఆయనకు ముడిపెట్టి, లోకేష్‌ను విమర్శించడం భావ్యం కాదు కదా అన్న నిర్ణయానికి వచ్చారు. దానితో పసుపు సైనికుల ఆగ్రహాగ్ని సాయంత్రం తర్వాత చల్లారింది. అయితే చివరకు.. మరి ఆ ఇప్పాల అప్పుడు పెట్టిన పోస్టులపై ఇప్పుడు కేసులు పెట్టవచ్చు కదా అన్న మరో ప్రశ్నను తెరపైకి తెచ్చారు. ఇదండీ.. సిస్కో..ఇప్పాల.. ఒక లోకేష్ కథ!

డిజిటల్ న్యూస్ పేపర్

బుధవారం 26, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

# పార్కింగ్ ఫీజుల క్రమబద్ధీకరణకు ఏపీ ప్రభుత్వ జీవో


## పార్కింగ్ స్థలాల దుర్వినియోగాన్ని / దోపిడీని ఆపడమే లక్ష్యం


## 2025 ఏప్రిల్ 1 నుంచి పార్కింగ్ ఫీజుల నిబంధనలు అమలు

వాణిజ్య స్థలాలు / మాల్స్ / మల్టిప్లెక్స్ లలో జీవో ప్రకారం వాహన పార్కింగ్ ఫీజులు వసూలు చేయాలని ఆయా యజమానులకు ఆదేశాలు

### వాణిజ్య స్థలాలు / మాల్స్ / మల్టిప్లెక్స్ లలో పార్కింగ్ ఫీజులు :

| | |
|---|---|
| మొదటి అరగంట | పార్కింగ్ ఫీజు ఉచితం |
| అరగంట నుంచి గంట | ఏదైనా కొన్నట్టు బిల్లు చూపిస్తే పార్కింగ్ ఫీజు లేదు<br>లేదంటే నిర్దేశించిన పార్కింగ్ ఫీజు కట్టాలి |
| గంట తర్వాత | పార్కింగ్ ఫీజు కంటే ఎక్కువ మొత్తానికి ఏదైనా బిల్లు, సినిమా టికెట్ చూపిస్తే పార్కింగ్ ఫీజు లేదు<br>లేదంటే నిర్దేశిత పార్కింగ్ ఫీజు కట్టాలి |



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Municipal Administration & Urban Development Department – Regulation of Parking fee being collected in the commercial establishments/ Malls / Multiplexes and to prevent misuse of parking by the outsiders and in the public interest – Orders – Issued.

MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (M) DEPARTMENT

G.O.MS.No. 44

Dated: 24-03-2025
Read the following:

1. G.O.Ms.No.119, MA&UD (M) Department, dated:28.03.2017
2. From Sri Vikas Pandey, President of A.P., & In-charge of Telangana State, Consumer Rights Organization, dated 14.10.2019
3. From the C&DMA, A.P., Guntur, Lr.Roc.No.14034/201/2019-K SEC(3012571/2019-K3), dated 27.11.2019.
4. From the DTCP Lr. Roc No.17/82/2021/PLG (e-1378320), dt.19.07.2024

ORDER:

****

In the reference 1st read above, the Government have issued the Andhra Pradesh Building Rules, 2017 applicable to the building activities in the State, based on the Model Building Bye-Laws, 2016 of Government of India. In the above said ...ules, there are provisions to provide parking space mandatorily in buildings as ...ecified therein. Subsequently, representations have been received against the ...ction of parking fee from the Malls, Multiplexes etc., in the State of Andhra ...nd also requesting to provide parking place at free of cost.

...rence 3rd read above, the Commissioner & Director of Municipal ...roposed certain guidelines for rationalizing and regulating the ...ed in the commercial establishments/Malls/ Multiplexes ...ng by the outsiders and in the public interest. In the ...ctor of Town & Country Planning has submitted ...er & Director of Municipal Administration is ...may be considered.

...nation of the matter and in order to ... being collected in the commercial ...o prevent misuse of parking by the ...sue the following guidelines.

| Parking fee to be collected |
|---|
| ...e., no parking fee to be collected ...y person. |

03

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, మార్చి 2025


## ఈ నెల 31 లోపు ఆస్థి పన్ను బకాయిలు చెల్లించండి

- వడ్డీలో 50 శాతం రాయితీని పొందండి
- పురపాలక శాఖ అడిషనల్ డైరెక్టర్ వి.అనురాధ

**విజయవాడ:** ఆస్థి పన్ను బకాయిలు ఈ నెల 31 లోపు చెల్లించాలని, గడువు లోపు ఒకే సారి ఏకమొత్తంలో చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పురపాలక శాఖ అడిషినల్ డైరక్టర్ సి. అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్థ సంవత్సరానికి జూన్, రెండవ అర్థసంవత్సరానికి డిసెంబర్ లోపు పన్ను చెల్లించని వారు 2శాతం వడ్డీ తో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే పన్ను




చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలక సంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూళ్ల మెరుగుపరుచుటకు, ఆస్థి పన్ను, ఖాళీ స్థలంపై పన్నులు ఈ నెల 31లోపు ఏకమొత్తంలో ఒకే సారి చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కావున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హామీలపై నిలదీస్తే అరెస్ట్ చేస్తారా?

- ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేయడం కూడా నేరమా?
- మహిళా మోర్చా కార్యకర్తల అరెస్టును ఖండిస్తున్నాం
- మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి
- మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం బిజెపి నిరసన



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎదుట నిరసన వ్యక్తం చేసిన మహిళా మోర్చా కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీల అమలును డిమాండ్ చేస్తే అరెస్టు చేయడమేనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నైతికత?

మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఆర్థిక సహాయం ఇస్తామన్నారు.. ఏమైంది..? 18 ఏళ్లు నిండిన అమ్మాయిలకు ఉచితంగా స్కూటీలు ఇస్తామన్నారు.. ఇంతవరకు ఏ ఒక్కరికీ ఇవ్వలేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ. 20 లక్షలకు పెంచుతామన్నారు.. ఎందుకు అమలు చేయడంలేదు..? పెన్షన్ మొత్తాన్ని రూ.4,000కి పెంచుతామన్నారు.. కాంగ్రెస్ సర్కారు మాట మీద నిలబడటం లేదెందుకు..? అభయ హస్తం నిధులు ఇంకెప్పుడు విడుదల చేస్తారు? కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాలోకానికి సమాధానం చెప్పాలి. ఎన్నికల ముందు హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుని, అధికారంలోకి రాగానే వెనుకడుగు వేసిన కాంగ్రెస్ పార్టీ, పదే పదే మోసం చేస్తోంది.

తెలంగాణలో మహిళలపై వేధింపులు, హత్యలు, అఘాయిత్యాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళల సమస్యలు పట్టవు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించాలి.

తుకారాం గేట్, అఫ్జల్ గంజ్, ఫలక్ నుమా, నారాయణగూడ, సీతాఫల్ మండి పోలీస్ స్టేషన్లకు తరలించిన సుమారు 150 మంది మహిళా మోర్చా కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి. లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరిస్తున్నాం.

## తమిళనాడులో జనసేన!

- ప్రజల అభీష్టం మేరకే ఈ అడుగు
- పవన్ కల్యాణ్ ప్రకటన

**చెన్నై:** ప్రజల అభీష్టం మేరకే తమిళనాడులో జనసేన అడుగు పెడుతుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఓ తమిళ టీవీ ఛానెల్ ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. తమిళ కవి భారతియార్‌పై తనకు అభిమానం ఉందన్నారు. 1982 నుంచి 1995 వరకు చెన్నైలో ఉన్నామని తెలిపారు. మైలాపూర్‌లోని పాఠశాలకు వెళ్లేటప్పుడు 'కోళి కూవుదు' పాట తన తొలి జ్ఞాపకమని, అప్పట్లో తనకు 13ఏళ్లు ఉండొచ్చని పేర్కొన్నారు. తనను వదిన కూరగాయల మార్కెట్ కు వెళ్లమన్నప్పుడు అవసరమైన కూరగాయల పేర్లు తమిళంలో ఏమంటారో రాసుకుని వెళ్లానని గుర్తు చేసుకున్నారు. విజయ్ రాజకీయ ప్రవేశం తన రాజకీయ ప్రస్థానంతో పోల్చడంపై స్పందిస్తూ.. ఒకరి సినిమాలను ఒకరం డబ్బింగ్ చేసుకున్నామని, నటుడు విజయ్‌ను ఒకసారి మాత్రం కలిశానని చెప్పారు.

తనకు రాజకీయాల్లో పలువురు నాయకులు స్ఫూర్తిగా ఉన్నా తమిళనాడులో ఎంజీఆర్, అన్నాదురై పెద్ద ప్రేరణగా నిలిచారని పేర్కొన్నారు. నటుడిగా ఉండి వెంటనే ముఖ్యమంత్రి కాలేరన్నారు. ఎన్టీఆర్‌కు జరగలేదా? అనే ప్రశ్నకు 'అది అరుదైన ఒకటి' అని, ఆయనకు మాత్రమే దక్కిన అవకాశమని తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ ఫార్ములా తరహాలో తమిళనాడులోనూ 2026 శాసనసభ ఎన్నికల్లో అన్నాడీఎంకే, విజయ్ కూటమి ఏర్పాటు చేస్తే పవర్‌ఫుల్ కాంబోగా ఉంటుందని వినిపిస్తున్న అభిప్రాయాలపై ప్రశ్నించగా... ఇది రాజకీయ సమీకరణాలపై ఆధారపడింది కాదని, ఎడప్పాడి పళనిసామి, విజయ్ మధ్య ఉన్న కెమిస్ట్రీపై ఆధారపడి ఉంటుందని తెలిపారు.

ఇక్కడ పొత్తులు కుదిరితే సీట్ల షేరింగ్ ఎలా జరుగుతుందో చెప్పలేమన్నారు. డిజైన్ చేసి చేస్తే విజయవంతవుతుందా అనేది చెప్పలేమన్నారు. రాజకీయాల్లో ఈ స్థాయికి ఎదిగిన మీరు సీనియర్‌గా విజయ్‌కు ఏమి సలహా ఇస్తారనే ప్రశ్నకు... రాజకీయం అనేది క్లిష్టమైన ప్రయాణమని, దానికి సిద్ధపడాలని తెలిపారు.

### స్టాలిన్‌పై సదుద్దేశం

అన్నాడీఎంకే వ్యవస్థాపక దినోత్సవానికి ట్వీట్ శుభాకాంక్షలు చెప్పడంపై ప్రశ్నించగా స్టాలిన్ పుట్టినరోజుకూ శుభాకాంక్షలు చెప్పినట్టు తెలిపారు. ఏడాది కిందట చూసిన మంచి తమిళ చిత్రం 'వడ చెన్నై' అన్నారు. 'ముదల్ మరియాదై' ఆల్ టైమ్ ఫేవరేట్ చిత్రమని, శివాజీ గణేశన్‌కు అభిమానినని పేర్కొన్నారు. ఆ చిత్రం తనను బాగా ఇన్‌స్పైర్ చేసిందని పవన్ తెలిపారు. ఎడప్పాడి పళనిసామి బలమైన నాయకుడన్నారు. ఎన్డీయేలోకి అన్నాడీఎంకే వస్తుందని భావిస్తున్నారా అనే ప్రశ్నకు అవి ఒకప్పుడు ఇమిడి ఉండేవని, మళ్లీ కలవడంలో తప్పేమీ లేదని తెలిపారు.

భవిష్యత్తులో అన్నాడీఎంకేతో జనసేన పొత్తు అవకాశాలను కొట్టి పారేయలేమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి నిర్ణయం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ఉండాలని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై కూడా బలమైన, మంచి నాయకుడన్నారు.



తమిళనాడుకు సేవలు అందించడానికి తగిన నాయకుడని, ఆయనకు మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్‌పై తనకు సదుద్దేశం ఉందన్నారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత 'అమ్మ' క్యాంటీన్లు తొలగించలేదని, ఆ విషయాన్ని తాను ట్వీట్ కూడా చేశానని తెలిపారు.

## మార్గదర్శి - బంగారు కుటుంబం

- ఉగాది రోజున సీఎం చేతుల మీదుగా ప్రారంభం
- పేదరిక రహిత ఏపీ సాధనే లక్ష్యంగా పీ4 కార్యక్రమం
- సంపన్నవర్గాలు నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా రూపకల్పన
- ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్

**అమరావతి:** ఉగాది పండగ రోజున మార్గదర్శి- బంగారు కుటుంబం అనే వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన స్వర్ణాంధ్ర విజన్ 2047 విజన్ డాక్యుమెంటులో భాగంగా పీ4 కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జీరో పావర్టీ సాధనే లక్ష్యంగో పీ4 కార్యక్రమం రూపొందించామన్నారు. సమాజంలో ఉన్నతంగా ఉన్న 10 శాతం సంపన్న వర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేద కుటుంబాలను ఆదుకుని వారి అభ్యున్నతికొరకు స్వచ్ఛందంగా ముందు కొచ్చేవారి కొరకు రూపొందించిన కార్యక్రమమే మార్గదర్శి- బంగారు కుటుంబం అన్నారు.

పేద కుటుంబాలను ఆదుకునే వారు మార్గదర్శిగా, ఆదుకోబడిన పేద కుటుంబాన్ని బంగారు కుటుంబంగా పరిగణించడమవుతుందన్నారు. ఇప్పటికే 1.28 కుటుంబాలను సర్వే చేసి అందులో పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాలను గుర్తించామని, వీటిలో ఆదుకోదగ్గ కుటుంబాలను 28 లక్షల కుటుంబాలను గ్రామసభల ద్వారా గుర్తించామన్నారు. మార్గదర్శి- బంగారు కుటుంబం అనేది ప్రభుత్వ పథకం కాదని, ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమమని, ప్రజలకు ఈ విషయంలో అవగాహన



కల్పించాలన్నారు.

ఉగాది రోజున ఈ బృహత్తర వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా జిల్లా కలెక్టర్లు సహకారం అందించాలని కోరారు.

### పీ4 స్వర్ణాంధ్ర సొసైటీ

బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చే వారి కొరకు పీ4 స్వర్ణాంధ్ర సొసైటీ ఏర్పాటు చేసిన ఒక పోర్టల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో ఎవరైనా సరే లాగిన్ అయి వారు ఒక కుటుంబాన్ని ఎలా ఆదుకోవాలనుకుంటున్నారో ఎలా దత్తత తీసుకోదలచుకున్నారో అందులో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సొసైటీలను రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజక వర్గం, సచివాలయ స్థాయిలో కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.



మంగళవారం అసెంబ్లీలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని కలిసి హెచ్ యూ జె మీడియా డైరీ 2025ని అందజేసిన హెచ్ యూ జె నాయకులు బి.అరుణ్ కుమార్, బి.రాజశేఖర్,గంధ్ర నవీన్, క్రాంతి, శ్రీకాంత్, సీనియర్ జర్నలిస్టులు గంగన్న, బస్వరాజ్, జాన్ రాస్,శ్రీనివాస్, తదితరులు.



## ప్రభుత్వ విద్యా సంస్థల్లో స్టూడెంట్స్ సంఖ్య తగ్గుతోంది

- విద్యాశాఖ బడ్జెట్ పద్దుపై అసెంబ్లీలో చర్చ
- సమాధానం ఇచ్చిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్:** సమాజంలో అన్నింటికంటే ముఖ్యమైనది విద్య, వైద్యం. ప్రతి కుటుంబానికి కనెక్ట్ అయ్యే సబ్జెక్టులు. మానవ సమాజ గుణాత్మక పురోగతికి దోహదం చేసేది విద్య. గత ఏడెనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో స్టూడెంట్స్ సంఖ్య తగ్గుతోంది. ఇది మంచి పరిణామం కాదు.

662 రెసిడెన్షియల్ స్కూళ్లు రెంటెడ్ బిల్డింగుల్లో నడుస్తున్నాయి. సుమారు 2 లక్షల మంది విద్యార్థులు అరకొర వసతులతోనే చదువుకుంటున్నారు. స్కూళ్లు మంజూరు చేయడం మంచిదే. కానీ, వసతులు కూడా కల్పించాలి. పిల్లల పేరెంట్స్ భయపడుతూ స్కూల్‌కు పంపించే పరిస్థితి ఉండకూడదు.

స్కూల్‌లో ఉన్న పిల్లల గురించి ఇంటిదగ్గరున్న తల్లిదండ్రులు ఆందోళన చెందే పరిస్థితులు ఉండకూడదు. నేను నా నియోజకవర్గంలో స్కూళ్లలో చాలాసార్లు పర్యటించాను. అక్కడ సరిపడా వసతులు లేవు. అది చూసి నాకే బాధేసింది. అందుకే అన్ని స్కూళ్లలో అవసరమైన దిద్దుబాటు చర్యలు ప్రారంభించాను.

పిల్లలకు అవసరమైన విశాల తరగతి గదులు, ల్యాబులు, మంచి నీటి వసతి, క్లీన్ వాష్ రూమ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ప్రభుత్వ టీచర్లంతా మెరిటోరియస్.. వారు తాము పనిచేసే విద్యా సంస్థలను ఓన్ చేసుకోవాలి. పిల్లలను భావి పౌరులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలి. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను 11,600 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నాం.

ఆకునూరి మురళి నేతృత్వంలో ఎడ్యుకేషన్ కమిషన్ వేశాం. కమిషన్ సూచనల మేరకు విద్యా వ్యవస్థను బాగుచేస్తాం. మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు, తెలుగు వర్సిటీకి సురవరం పేరు పెట్టుకున్నాం. ఆడపిల్లలకు విద్య చాలా అవసరం. ఈ సమాజాన్ని తీర్చిదిద్దేది వారే. మహిళలు చదువుకుంటే సమాజం బాగుంటుంది. 11 వేలకు పైగా టీచర్లను భర్తీ చేశాం. 12 యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.

కొత్త కోర్సులను ఇంట్రడ్యూస్ చేశాం. మన పిల్లల స్కిల్స్ పెంచేందుకు, ఎంఎన్‌సీ కంపెనీలు, విదేశీ యూనివర్సిటీలతో మన రాష్ట్ర యూనివర్సిటీలు ఒప్పందం చేసుకున్నాయి. యూనివర్సిటీల్లో డిటెన్షన్, డ్రాప్ అవుట్స్, మల్టిపుల్ ఎంట్రీస్, మల్టిపుల్ ఎగ్జిట్స్, కామన్ సిలబస్, తదితర అంశాలపై చర్చించేందుకు ఇదివరకే కమిటీ వేశాం. కమిటీ నివేదిక వచ్చాక అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం.

ప్రభుత్వ విద్యా వ్యవస్థను స్ట్రెంతెన్ చేయడానికే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఉర్దూ టీచర్ పోస్టులను భర్తీ చేస్తాం. టైప్ రైటింగ్ కోర్సులను కంటిన్యూ చేసే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటాం. త్వరలో ఫీజు రెగ్యులేటరీ కమిటీని నియమిస్తాం.

## స్టేట్ ట్యాక్సెస్ (జీఎస్టీ) స్పెషల్ కమిషనర్‌గా నూతలపాటి సౌమ్య

**గుంటూరు:** రాష్ట్ర జి. ఎస్.టి శాఖ ప్రత్యేక కమిషనర్‌గా నూతలపాటి సౌమ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఉదయం స్టేట్ ట్యాక్సెస్ (జీఎస్టీ) చీఫ్ కమిషనర్ కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టారు. డిల్లీలోని కేంద్ర ఆర్థిక శాఖ నుండి వచ్చిన ఆదేశాల మేరకు సౌమ్య కేంద్ర సర్వీసు నుండి రాష్ట్ర సర్వీస్ కు డిప్యూటేషన్ ప్రాతిపదికన బదిలీ అయ్యారు.



గుంటూరులోని కస్టమ్స్, జి.ఎస్.టి అప్పీల్స్ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తూ, ఈ నెల 12 న రిలీవ్ అయ్యి, అదే రోజున ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్ట్ చేసారు. కాగా సోమవారం ఆమెకు పోస్టింగ్ ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్‌కు చెందిన సౌమ్య సీనియర్ అధికారి కావటంతో ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఎస్.టి శాఖ లో ప్రత్యేక కమిషనర్ హోదా కల్పించింది. ఆమె మూడేళ్ల పాటు స్టేట్ జి.ఎస్.టి శాఖలో పనిచేస్తారు.

## చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం
- త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు
- ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో చేనేత వస్త్రాల అమ్మకాలు ది పెరిగాయన్న మంత్రి
- మంత్రి సవితకు నేతన్నల ధన్యవాదాలు
- ఎగ్జిబిషన్ల నిర్వహణతో రోజూ మాకు పని దొరుకుతోందని వెల్లడి


**విజయవాడ:** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయను న్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన,అమ్మకాల స్టాళ్లను మంగళ వారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు.

ఈ ఎగ్జిబిషన్‌లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరి చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి,ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు.

### నేతన్నలకు ఇచ్చిన హామీల అమలు

నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు.

నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ పథకంలో



ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు.

### త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లు

చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

### రోజూ మాకు పని దొరుకుతోంది : నేతన్నల హర్షం

అనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు... మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్లు నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు.

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.










కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కలిసిన టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు..

కూటమి అంతర్గత విషయాలపై అమిత్ షాతో చర్చించిన ఎంపీ లావు..

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, మార్చి 2025 ||

# హిందూ జనాభాను తగ్గించింది కాంగ్రెస్ కాదా?

- అందువల్లే ఈరోజు దేశంలో ముస్లింల జనాభా 700 శాతం పెరిగింది
- మేం తలుచుకుంటే ప్రజల్లో తిరగలేరు
- దొంగనోట్ల వ్యవహారాన్ని దారిమళ్లించేందుకే పార్టీ పెట్టింది వాస్తవం కాదా?
- కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, సీపీఎం, ఎంఐఎం పార్టీలు ముమ్మాటికీ దొంగల ముఠానే
- ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలు ఏమైపోయాయి?
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



హైదరాబాద్:బీఆర్ఎస్- కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బిజెపి పై విష ప్రచారం చేస్తున్నాయి. గత మూడు రోజుల నుంచి బీఆర్ఎస్ నాయకులు కల్లు తాగిన కోతిలాగా వ్యవహరిస్తున్నరు. ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు.

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై అవాకాశవాద రాజకీయాలు చేస్తూ తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం చేయడం, నోటికొచ్చినట్లు మాట్లాడడం వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనం. దాసోజు శ్రవణ్ సోకాల్డ్ విద్యావేత్త. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించగానే భవిష్యత్తును వెతుక్కుంటూ తిట్టిన పార్టీలోకి వెళ్లి బీఆర్ఎస్‌కు దాసోహమంటున్నారు. దొంగనోట్ల కేసులో కేసీఆర్‌పై కాచిగూడ పీఎస్‌లో కేసు నమోదైందని ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలు ఏమైపోయాయి?

ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి కోసం ఆరాటపడి, దాసోజు శ్రవణ్, ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ మాట మార్చి మాట్లాడుతున్నారు. పదవుల కోసం పార్టీలు మారుతున్న అలాంటి నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరిస్తున్నాం. మేం తలుచుకుంటే ప్రజల్లో తిరగలేరు. కేసీఆర్ దొంగనోట్ల ప్రింటింగ్ ప్రెస్ పెట్టారని, దొంగనోట్ల వ్యాపారం చేశారని తెలంగాణ ప్రజలందరూ మాట్లాడుకుంటున్నరు. ఇదేమీ కొత్తగా వచ్చిన విమర్శ కాదు. 1996-99 మధ్య కేసీఆర్.. రామకృష్ణ గౌడ్ అనే వ్యక్తితో కలిసి బీదర్ లో దొంగనోట్లు ముద్రించారని ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని అప్పటి ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్పీ ధృవీకరించారు. కేసీఆర్ అవినీతి చరిత్ర ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచే మొదలైంది. కేసీఆర్ .. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేశారు. అప్పుడు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వి.హన్మంతరావు పనిచేశారు.

దొంగనోట్ల వ్యవహారంలో కేసీఆర్ పై ఆలిండియా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం నబీ ఆజాద్ కి వీహెచ్ ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కేసీఆర్ టీడీపీలో చేరింది వాస్తవం కాదా..? దొంగనోట్ల కేసు ఉన్నందునే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు .. కేసీఆర్ కు మంత్రి పదవి ఇవ్వలేదు. కేసీఆర్.. దొంగనోట్ల వ్యవహారాన్ని దారిమళ్లించేందుకే తెలంగాణ ఉద్యమానికి తెరలేపి, పార్టీ పెట్టింది వాస్తవం కాదా? దొంగనోట్లు ముంద్రించడం, దొంగ పాస్ పోర్టులు చేయడం, విదేశాలకు మహిళల అక్రమ రవాణా చేయడం వంటి ఆరోపణలు గతంలో కేసీఆర్ పై వచ్చినవే కదా? దీనిపై అసెంబ్లీలో, బయటా చర్చ కూడా జరిగింది. కేసులు నమోదయ్యాయి.

దొంగనోట్ల నిందితుడు మంత్రి కేసీఆర్ ను బర్తరఫ్ చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోజు పెద్దఎత్తున ధర్నా చేసింది. ఇప్పుడు ఆ విషయం మర్చిపోయిందా? ఇప్పుడేమో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, డీఎంకే, సీపీఎం పార్టీలన్నీ కలిసి తిరుగుతున్నాయి. 2006లో యూపీఏ హయాంలో కేసీఆర్ కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు సహారా స్కాంలో చిక్కుకుని మంత్రి పదవి వదిలేశారు.

ఆ వెంటనే.. తెలంగాణ గురించి కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, సీపీఎం, ఎంఐఎం పార్టీలు ముమ్మాటికీ దొంగల ముఠానే. లిక్కర్ స్కాంలో దొరికింది బీఆర్ఎస్ పార్టీ నేతలు. గోల్డ్ స్కాం కేసులో పినరయి విజయన్ నిందితులుగా ఉన్నారు.

రూ. 10 వేల కోట్ల లిక్కర్ స్కాం డీఎంకే పార్టీ మెడ మీద వేలాడుతోంది. ఈడీ ధృవీకరించింది. వీరికి తోడు పంజాబ్ లోని ఆప్ ప్రభుత్వం లిక్కర్ స్కాంలో మునిగిపోయింది. తమిళనాడులో జనాభా తగ్గింది. కానీ తెలంగాణలో తగ్గలేదు. ఉత్తరప్రదేశ్ లో మాదిరిగానే జనాభా పెరిగింది. మేం ఇద్దరం.. మాకు ఇద్దరం అంటూ నినాదం తీసుకొచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి హిందూ జనాభాను తగ్గించింది కాంగ్రెస్ కాదా? అందువల్లే ఈరోజు దేశంలో ముస్లింల జనాభా 700 శాతం (22 కోట్లకు) పెరిగింది.

జనాభా నియంత్రణ అందరికీ ఒకే విధంగా ఉండాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, సీపీఎం పార్టీలు డిమాండ్ చేస్తాయా? కాంగ్రెస్ మత రాజకీయాల కోసం డీలిమిటేషన్‌ను వక్రీకరించడం దుర్మార్గం! కర్ణాటక ప్రభుత్వం కాంట్రాక్టుల్లో మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చి అక్కడి ప్రజలను మోసం చేసింది.

కేసీఆర్ మొదటి నుంచి హిందూ వ్యతిరేకి. కరీంనగర్‌లో "హిందూ గాళ్లు, బొందుగాళ్లు" అన్నది కేసీఆర్ కాదా? ఈ విషయాన్ని ప్రజలు మర్చిపోలేదు. 1947లో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ముస్లింలను కోరిన వెంటనే భారతదేశాన్ని విభజించింది.

# చంపుతానని బెదిరిస్తున్న ఇంటెలిజెన్సీ డిఎస్పీ కొప్పిశెట్టి రాంబాబు!


- వైసీపీ హయాంలో కాల్ మనీ వ్యవహారం బహిర్గతం చేయడంతో ఇబ్బందులు
- ఈ ప్రభుత్వంలోనైనా న్యాయం చేయండంటూ వినతులు
- ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటును అడ్డుకుంటున్న వైసీపీ ఎంపీటీసీ
- ఫిర్యాదుదారుల నుంచి ఆర్జీలను స్వీకరించిన అన్నమయ్య అర్బన్ డెవలప్ మెంట్ అథారిటి ఛైర్మన్ రూపేంద్రరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ వజ్జా బాబురావు

మంగళగిరి, మహానాడు: ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో భూ కబ్జా సమస్యలతోపాటు అనేక సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల నుంచి అన్నమయ్య అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ రూపేంద్రరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ వజ్జా బాబురావులు వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, ఇతర సమస్యలపై సంబంధించిన అధికారులతో వెంటనే ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- ఇంటెలిజెన్సీ డిఎస్పీ కొప్పిశెట్టి రాంబాబు తనను చంపుతానని బెదిరించడమే కాక తనపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన జమ్మలమూడి సుధీర్ అనే వ్యక్తి ఆందోళన వ్యక్తం చేశారు. కాల్ మని కి సంబంధించిన సమాచారం తన వద్ద ఉందని, దాన్ని బహిర్గతం చేశానని ఈ చర్యలకు పాల్పడుతున్నట్టు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
- అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలంలోని చెన్నంశెట్టి రామచంద్ర, చెన్నంశెట్టి నారాయణలు దొంగ పత్రాలు సృష్టించి 2103/4 సర్వే నెంబర్ లోని 40 సెంట్ల భూమిని కబ్జా చేశారని, అంతేకాక కోర్టును కూడా తప్పుదోవ పట్టించారని కొందరు వాపోయారు. సంక్రాంతి సంబరాల సమయంలో ఈ భూమిలో పశువుల పండుగ జరుపు కునే వారు. ఈ భూమికి సంబంధించిన ఫేక్ డాక్యుమెంట్లను రద్దు చేసి ఆభూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని అర్జిదారులు కోరారు.
- గుంటూరు జిల్లా, పొన్నూరు నియోజకవర్గంలోని పెదకాకాని మండలంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు వైసీపీఎంపీటీసీ అడ్డుకుం టున్నారని, స్థానిక ఎమ్మెల్యే కలుగజేసుకుని విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని ఈ సందర్భంగా టీడీపీ అభిమానులు గ్రీవెన్స్‌లో తెలిపారు.
- తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట గ్రామానికి చెందిన కాంత కుమారి... తన ఇద్దరు పిల్లలు వికలాంగులని, ఇంటి స్థలం మంజూరు చేయమని వైసీపీ హయాంలో కోరగా.. వాలంటీరుకు రూ. 5 వేలు, మధ్యవర్తులు, అధికారులకు రూ. 50 వేలు ఇస్తే ఇంటి స్థలం ఇప్పిస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వంలోనైనా ఇంటి స్థలం ఇచ్చేలా చూడాలని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు.
- కర్నూలు జిల్లా, ఆదోని మండలం మంత్రికి గ్రామానికి చెందిన బి.ఇందిరమ్మ చిన్నకొడుమూరు గ్రామానికి చెందిన మాధవరెడ్డి తదితరులు తనపై తప్పుడు కేసులు నమోదు చేయించి ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చేయాలని కోరారు.
- పల్నాడు జిల్లా, దుర్గి మండలం నిదానంపాడు గ్రామానికి చెందిన గాడిపర్తి శ్రీదేవి అద్దెకిచ్చిన గదులను ఖాళీ చేయమని కోరితే.. పంగలూరి అంజయ్య, అతని అనుచరులు తనపై రాడ్ లతో, కర్రలతో దాడి చేశారని ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేసి ఆరు నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోవడంలేదని, విచారించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



- విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లోని శానిటేషన్ శాఖలో 60 మంది పనిచేస్తున్నారు. ప్రభుత్వం కొత్తగా నియమిస్తున్న వీఎంసీ శానిటేషన్ వర్క్ లో అప్కాస్ విధానంలో భర్తీ చేస్తున్న 150 పోస్టులలో శానిటేషన్ శాఖలో పనిచేసే 60 మందికి అవకాశం కల్పించాలని గ్రీవెన్స్ లో మొరపెట్టుకున్నారు.
- వైసీపీ హయాంలో ఇంటి స్థలం ఇవ్వగా.. అందులో ఇల్లు నిర్మించుకుంటే దానికి సంబంధించిన బిల్లులు మంజూరు చేయలేదని, టీడీపీ హయాంలోనైనా ఇంటి నిర్మాణపు బిల్లులు మంజూరు చేయించాలని నంద్యాల జిల్లా పాణ్యం మండలం పాణ్యం గ్రామానికి చెందిన యడ్లమని ఆవేద వ్యక్తం చేశారు. .
- తన కోడలి నుండి తనకు రక్షణ కల్పించాల్సిందిగా పోలీసులను ఆశ్రయిస్తే పోలీసులు వెటకారంగా మాట్లాడుతూ.. పట్టించుకోవడం లేదని ఇదివరకు అనేకసార్లు తన కోడలు తనను గాయపరిచినట్టు పోలీసులకు చూపించి ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ కట్టలేదని గుంటూరులోని కొండవెంకటప్ప కాలనీకి చెందిన ఉయ్యాల చిన్నమ్మ తెలిపారు.
- అనకాపల్లి జిల్లా, మునగపాక మండలానికి చెందిన పనగళ్ల అచ్చుతాంబకు చెందిన ఆస్తిని ఆమె కుమార్తె జీలది ముదిశివలక్ష్మి అనే ఆమె ధ్రువపత్రాలను మార్చేసిందని, తప్పుడు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ తీసుకుని కోట్లాది రూపాయల ఆస్తిని కాజేసిందని ఈ విషయాన్ని విచారించి తగు న్యాయం చేయాల్సిందిగా బాధితులు కోరారు.








# నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్ల లక్ష్యం

- సీఎం చంద్రబాబు నాయుడు




వెలగపూడి: కలెక్టర్ల సమావేశంలో పియం సూర్య ఘర్ పథకంపై సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టామని అన్నారు. ఆ ప్రకారం ఈ ఏడాది రాష్ట్రంలో 20 లక్షల రూఫ్ టాఫ్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈవిషయంలో ఎంఎల్ఏలు, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

2 కిలోవాట్ రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే ఎస్సి,ఎస్టి లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం 60వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 55 వేల రూ.లను సబ్సిడీగా అందించి నూరు శాతం ఉచితంగా అందిస్తుందని తెలిపారు.వారి అవసరాలకు వినియోగించు కోగా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అందిస్తే యూనిట్ కు 2రూ.ల 90 పైసలు వంతున చెల్లించడం జరుగుతుందని సీఎం పేర్కొన్నారు.

ప్రస్తుతం ఎస్టి, ఎస్సిలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఈపథకం అమలుతో వారికి మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. అదే బిసి వర్గాలకు అయితే 2కిలో వాట్ కు కేంద్రం 60 వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 20 వేలు అందించనుండగా మరో 35 వేల రూ.లను లబ్ధిదారులు బ్యాంకు ద్వారా రుణం పొంది 5ఏళ్ళ కాలపరిమితితో తిరిగి చెల్లించ వచ్చని అన్నారు.

ఈ యూనిట్లు ఏర్పాటు చేసుకున్నవారు వారి అవసరాలకు వినియోగించగా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తే యూనిట్ 2రూ.ల 90 పైసలకు కోనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అన్ని రాష్ట్రాలు ఈపథకం అమలు ప్రారంభించక ముందే మనం వీలైనన్ని యూనిట్లు ఏర్పాటుకు కృషి చేయాలని సియం స్పష్టం చేశారు.

అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ పియం సూర్య ఘర్ ను కేంద్ర ప్రభుత్వం గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో 200 యూనిట్లు వరకూ ఉచిత విద్యుత్ పొందుతున్న ఎస్సి,ఎస్టి లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని అన్నారు. వారందరూ ఈపథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా చూడాలని చెప్పారు.

పియం సూర్య ఘర్ కార్యక్రమం డిమాండ్ డ్రైవెన్ ప్రోగ్రామ్ కావున ఎంత ఎక్కువ వినియోగించుకో గలిగితే అంత మేలు జరుగుతుందని సిఎస్ చెప్పారు.

# ఎంపీ వద్దిరాజు చొరవతో తెరుచుకున్న ఖమ్మం రైల్వే గేట్

ఖమ్మం: కొన్ని నెలలుగా మూసివేయబడిన ఖమ్మంలోని రైల్వే మధ్య గేట్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చొరవతో ఎట్టకేలకు తెరుచుకుంది. దీనిని మంగళవారం తెరవడంతో పాదాచారులు, వాహనాల రాకపోకలు తిరిగి మొదలయ్యాయి.దీంతో,గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారస్తులు, స్థానికులు, ప్రయాణీకులు హర్షం ప్రకటించారు.ఖమ్మం రైల్వే స్టేషన్‌లో మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు కొనసాగుతుండడంతో



ఈ గేట్‌ను మూసివేశారు. ఈ కారణంగా గత 4 నెలలుగా గాంధీ చౌక్, కమాన్ బజార్,వాటి పరిసరాలలో వ్యాపారాలు బాగా దెబ్బతిన్నాయి.గేట్ మూసివేత వల్ల తమకు ఎదురవుతున్న కష్టాలు,నష్టాల గురించి వ్యాపారస్తులు, స్థానికులు ఎంపీ రవిచంద్రను కలిసి వివరించారు.ఆయన సానుకూలంగా స్పందించి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా



దీని గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడం,రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేయడం తెలిసిందే.

మధ్య గేట్ తొలగించినట్టయితే, దే చోట బ్రిడ్జి లేదా అండర్ పాస్ వంటి ప్రత్యామ్నాయ మార్గాల సాధ్యాసాధ్యలను పరిశీలించాల్సిందిగా మంత్రిని ఎంపీ రవిచంద్ర కోరగా,ఆయన వెంటనే అధికారులకు తగు చర్యల కోసం ఆదేశాలిచ్చారు.బ్రిడ్జి లేదా అండర్ పాస్ నిర్మాణం పనులు మొదలయ్యే వరకు మూసివేయబడిన గేట్ ను తెరిపించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి పట్ల మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదేశానుసారం మంగళవారం గేట్ తెరవడంతో రాకపోకల పునరుద్ధరణ జరిగింది.

దీంతో గాంధీ చౌక్, కమాన్ బజార్ పరిసర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు,స్థానికులు, ప్రయాణీకులు తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రైవేటు భూములేవీ 22ఏలో ఉండకూడదు

- ఇదే ప్రభుత్వ ఆశయం
- పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎం తపన
- 22ఏ, ఫ్రీహెూల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్
- జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీలు
- భూ సమస్యలపైన కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి, మహానాడు: రాష్ట్రంలో ప్రైవేటు భూములేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవహారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.

సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన మూడో కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక దృఢసంకల్పంతో పని చేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడు సార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. సామన్యులకు, పేదలకు ఎటువంటి నష్టం కలగకుండా క్షేత్రస్థాయిలో భూ సంబంధ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ చెబుతుంటారని, క్షేత్రస్థాయిలో పేదలు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వోల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కరామవుతాయని తెలిపారు. ప్రైవేటు భూములు ఎట్టి పరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నాన్నారు.

రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నామన్నారు.

## ప్రత్యేక డ్రైవ్

రాష్ట్రంలో అన్ అబ్జెక్షనబుల్ ల్యాండ్స్ ఉన్న పేదలకు ఆ భూమిని క్రమబద్ధీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని, 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వీటి కోసం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని, దీనికి కలెక్టర్లు సహకారం అందివ్వాలని కోరారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా సాగింది. రీ సర్వేపైన గ్రామ సభలు పెట్టాం. ఆ తర్వాత రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. వీటితోపాటు పీజీఆర్ఎస్ లోనూ గ్రీవెన్స్ వస్తున్నాయి. వీటిల్లో 90 శాతం పరిష్కరించామని, వీటిని క్వాలిటీ డిస్పోజల్ చేయాలని ముఖ్యమంత్రి ఎప్పుడూ చెబుతుంటారు. కలెక్టర్లు ఆ దిశగా పని చేయాలన్నారు. రీ సర్వేను కూటమి ప్రభుత్వం చాలా పకడ్బందీగా చేస్తోంది. రోజుకు 20 ఎకరాల్లోనే చేస్తున్నాం.

కొత్తగా పాసుపుస్తకం జారీ చేయడంతో పాటు, దానికి జియోట్యాగింగ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాల్లో పలు చోట్ల భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయని, ఇలాంటి కేసులు కూడా త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్లీడర్లతో సమావేశమై ఆ కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రజలు తమ భూముల సమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారుల వద్దకు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని, ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పగలిగేలా ఒక స్పీకింగ్ నోట్ ఇచ్చే పరిస్థితికి చేరుకోవాలని కోరారు. ఎమ్మార్వో కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది సిటిజన్ ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హెూల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు.

వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాలిటీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

# సంక్షేమానికి తొలి ప్రాధాన్యం

వెలగపూడి: తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమంపై సీఎం పలు సూచనలు చేశారు. సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనకబడిన బడుగు బలహీన వర్గాలను ఆదుకోవాల్సివుందన్నారు.

తమ ప్రభుత్వంలో బడుగుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పీ4లో భాగంగా సమాజంలో అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. డ్వాక్రా, మహిళా సంఘాల ద్వారా పేదలను గుర్తించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకువచ్చేందుకు వన్ ఫ్యామిలీ -వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే నినాదాన్ని ముందుకు తీసుకువచ్చామన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త ఉండేలా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని సీఎం వెల్లడించారు.

## అరకు కాఫీకి బ్రాండింగ్.. చేనేత కార్మికులకు జీఎస్టీ రద్దు

గిరిజన సంక్షేమంలో భాగంగా అరకు కాఫీని ప్రోత్సహించాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రానున్న ఐదేళ్లలో అదనంగా లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని నిర్ణయించామన్నారు. కాఫీలో అంతరపంటగా వేసే నల్ల మిరియాలు, స్ట్రాబెర్రీ, అవకాడో, యాపిల్, జీడి వంటి పంటలను సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని సూచించారు.

గిరిజన ఉత్పత్తుల పరిరక్షణకు అవసరమైతే డ్రోన్ టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. సేంద్రియ సేద్యానికి అరకుకు మంచి అవకాశాలు ఉన్నాయని సీఎం చెప్పారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, మార్చి 2025

# ‘పీఎం సూర్యఘర్’ అమలులో ఏపీ నెం.1 కావాలి

◆ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:**

కలెక్టర్ల సమావేశంలో పీఎం సూర్యఘర్ పథకంపై సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టామని, ఆ ప్రకారం ఈ ఏడాది రాష్ట్రంలో 20 లక్షల రూఫ్ టాఫ్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసే



దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈవిషయంలో ఎంఎల్ఏలు, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

2 కిలోవాట్ రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం 60 వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 55 వేల రూ.లను సబ్సిడీగా అందించి నూరు శాతం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. వారి అవసరాలకు వినియోగించు కోగా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అందిస్తే యూనిట్ కు 2 రూ.ల 90 పైసలు వంతున చెల్లిస్తామని తెలిపారు.

ప్రస్తుతం ఎస్టీ, ఎస్సీలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఈ పథకం అమలుతో వారికి మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. అదే బీసీ వర్గాలకు అయితే 2 కిలో వాట్ కు కేంద్రం 60 వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 20 వేలు అందించనుండగా మరో 35 వేల రూ.లను లబ్ధిదారులు బ్యాంకు ద్వారా రుణం పొంది అయిదేళ్ళ కాలపరిమితితో తిరిగి చెల్లించవచ్చని అన్నారు. ఈ యూనిట్లు ఏర్పాటు చేసుకున్నవారు వారి అవసరాలకు వినియోగించగా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తే యూనిట్ 2 రూ.ల 90 పైసలకు కోనుగోలు చేస్తామని తెలిపారు. అన్ని రాష్ట్రాలు ఈ పథకం అమలు ప్రారంభించక ముందే ఆంధ్రాలో వీలైనన్ని యూనిట్లు ఏర్పాటుకు కృషి చేయాలని సీఎం అన్నారు. ఈ ఆంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ పీఎం సూర్య ఘర్ ను కేంద్ర ప్రభుత్వం గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్రంలో 200 యూనిట్లు వరకూ ఉచిత విద్యుత్ పొందుతున్న ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను గుర్తించినట్టు తెలిపారు. వారందరూ ఈ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమం డిమాండ్ డ్రైవెన్ ప్రోగ్రామ్ అని, ఎంత ఎక్కువ వినియోగించుకోగలిగితే అంత మేలు జరుగుతుందని సీఎస్ చెప్పారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం!

◆ లైన్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో వ్యవహరిస్తూ నియంత్రించాలి
◆ తగినన్ని నిధులు మంజూరు
◆ అవసరమైన చోట్ల డ్రోన్ల వాడండి
◆ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి, మహానాడు:**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే తగినంత మొత్తంలో నిధులను మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అంశంపై ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని దోమల ద్వారా సంక్రమించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రాంతాలలో ముందుగానే గుర్తించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో యాంటీ లార్వల్ ఆపరేషన్లను విస్తృతంగా నిర్వహిం చాలన్నారు. మనుషులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్ల ను వినియోగిస్తూ పిచికారి చేయించాలన్నారు. మానవ తప్పిదాల వల్ల ఈ వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ శాఖలు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ ఇటువంటి కేసు ప్రబలినా ఆ కేసు పై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


మంచినీరు కలుషితం ద్వారా వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, కలుషితం కాకుండా తగు ముందస్తు చర్యలను చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.50 లక్షల బోర్లు ఉన్నాయని, వాటన్నిటిని ముందుగానే ఫ్లష్ అవుట్ చేయించాలన్నారు. అయినప్పటికీ మంచినీరు కలుషితానికి అవకాశం ఉంటే, ఆయా బోర్లను వెంటనే తొలగించి వాటి స్థానంలో నూతన బోర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ నీరు కలుషితం కావడానికి వీల్లేదని, ఇందుకై ప్రోటోకాల్ ప్రకారం ఎస్ఓపిని పటిష్టంగా అమలుపరచాలని ఆదేశించారు.

అదేవిధంగా మంచినీటి పైపుల లీకేజీకి ఏ మాత్రం అవకాశం లేకుండా చూడాలని, ప్రత్యేకించి మురుగునీరు, వర్షపు నీటికి మంచినీటి సరఫరా పైపులు ఏమాత్రం ఎక్స్పోజ్ కాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచినీటి వనరులన్నిటిని ముందుగానే క్లోరినేషన్ చేసుకునే అంశంపై మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ శాఖలు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

పరిపాలన పరమైన లోపాల వల్లే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అందుకు ఏ మాత్రం అవకాశం లేకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అవసరమైన నిధులను తగినంత మొత్తంలో మంజూరు చేస్తామని, మంచినీరు మాత్రం కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

ఆహారం కూడా కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇందుకు వ్యవసాయ, పౌరసరాలు, ఆరోగ్య శాఖల మంత్రుల బృందం ఈ అంశాన్ని ఇప్పటికే పర్యవేక్షిస్తున్నది అన్నారు. సురక్షితమైన ఆహార సరఫరా అంశాన్ని కూడా ఈ బృందమే పర్యవేక్షించాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. ఈ మూడు నెలల పాటు వడదెబ్బకు ఎక్కువగా గురయ్యే అవకాశాలు ఉన్నందున, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సాటించాలన్నారు. చల్లని నీటిని సరఫరా చేసే చలివేంద్రాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను, మజ్జిగ ప్యాకెట్లు కూడా సరఫరా చేయాలన్నారు.

బహిరంగ మలవిసర్జనకు ఏ మాత్రం లేకుండా, వ్యక్తిగత టాయిలెట్లు ఉపయోగించుకునేలా చైతన్య పరచాలని, అవసరమైన చోట్ల వ్యక్తిగత టాయిలెట్స్‌ను వెంటనే మంజూరు చేసి వాటి నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి. కృష్ణ బాబు మాట్లాడుతూ ఆయా శాఖపరంగా సీజనల్ వ్యాధుల నియంత్రణ తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, మార్చి 2025


## షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లలో పార్కింగ్ ఉచితం!

**అమరావతి, మహానాడు:**
మొదటి అరగంట సేపు ఉచితంగా పార్కింగ్ సదుపాయం కల్పించాలి. మాల్స్ లో షాపింగ్ చేసినట్టు బిల్లు చూపిస్తే మొదటి గంటపాటు పార్కింగ్ ఉచితం సౌకర్యం కల్పించాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్ లలో పార్కింగ్ చార్జీలు వసూళ్ళపై ఆదేశాలు జారీ చేశారు. పార్కింగ్ ఫీజు కంటే ఎక్కువగా ధర ఉన్న సినిమా టిక్కెట్ లేదా షాపింగ్ చేసిన బిల్లు చూపిస్తే పార్కింగ్ పూర్తిగా ఉచితంగా ఇవ్వాలి.

ఆయా మాల్స్ , షాపింగ్ కాంప్లెక్స్ లు, మల్టీప్లెక్స్ యజమానులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో లో పేర్కొన్నారు.





## అమరావతి చిత్రకళ వీధికి రఘురామ మద్దతు

◆ ఆంధ్ర కళాకారులను ప్రోత్సహించాలని పిలుపు

**ఉండి,మహానాడు:** ఉండి ఎమ్మెల్యే , ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు, అమరావతి చిత్రకళ వీధికి తన మద్దతు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత & సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి తో కలిసి,




ఈ గొప్ప కళా ఉత్సవాన్ని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అనేక కళా రూపా లకు నిలయంగా ఉంది. ఇలాంటి వేదికలు కళాకారులను ప్రోత్సహించడానికి ఎంతో అవసరం. మన కళారూపాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా అందరం కృషి చేయాలి." అని అన్నారు.

కళాకారులను ప్రోత్సహించడానికి తన మద్దతుగా స్వయంగా ఒక చిత్రానికి బ్రష్ స్ట్రోక్ వేసి, కళా సమాజానికి అండగా నిలిచారు.

ఈ కార్యక్రమానికి మద్దతునిచ్చిన రఘురామకృష్ణ రాజు కి తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, తేజస్వి కళాకారుల సమాజాన్ని బలోపేతం చేసే ఇలాంటి ప్రోత్సాహం ఎంత ముఖ్యమో వివరించారు. కళాకారులు www.AmaravathiArtFestival.com వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకొని ఈ విశిష్టమైన కళా వేడుకలో పాల్గొనవచ్చు.

## నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

◆ జగ్గయ్యపేటలో కోల్డ్ స్టోరేజీ దగ్ధం దురదృష్టకరం..
◆ రైతులను ఆదుకోవాలని పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరతాం
◆ అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట:** తొర్రగుంటపాలెంలో సాయి తిరుమల కోల్డ్ స్టోరేజీ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదానికి గురికావడం దురదృష్టకరమని జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన కోల్డ్ స్టోరేజీని సందర్శించి ప్రమాద దృశ్యాలను పరిశీలించారు. ఏపీ ఫైర్ డైరెక్టర్ జనరల్ (డీజీ) మాదిరెడ్డి ప్రతాప్, నందిగామ ఆర్డీవో బాలకృష్ణతో మాట్లాడి అగ్నిప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాదానికి గురికావడం దురదృష్టకరమన్నారు. ఈ గోడౌన్‌లో ఏడాది నుంచి



దాదాపు 400 మంది రైతులు మిర్చి, అపరాలు ( పప్పు ధాన్యాలు)ను నిల్వ ఉంచారని చెప్పారు. ఈ ప్రమాదంతో సుమరు రూ. 20 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. రైతులు అధైర్యపడొద్దని ఉదయభాను భరోసా ఇచ్చారు.

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని జనసేన పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరతామని ఆయన తెలిపారు. కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం కూడా రైతులకు న్యాయం చేయాలని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎన్నడూ ఇలాంటి అగ్నిప్రమాద ఘటనలు సంభవించలేదని ఉదయభాను అన్నారు.

## అందరి చూపు మిషన్ ఆంధ్ర@2025 పైనే...

◆ మూడో విడత కలెక్టర్ల సమావేశం ప్రారంభం

**అమరావతి, మహానాడు:** రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం మూడో జిల్లా కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి.జయలక్ష్మి స్వాగతోపన్యాసం చేశారు. ఆమె ఏమన్నారంటే.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, మంత్రులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డిజిపికి, స్పెషల్ సిఎస్‌లకు, ప్రిన్సిపాల్ సెక్రటరీలకు, కార్యదర్శులకు, కలెక్టర్లకు స్వాగతం పలికారు.

ఈ మూడో జిల్లా కలెక్టర్ల సమావేశం ఎంతో వినూత్న రీతిలో జరుగుతుంది.. మిషన్ ఆంధ్ర@2025 లక్ష్యాల సాధనకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు వారి జిల్లాల అభివృద్ధికి ప్రణాళికలను ఈ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారు. నిరుపేదలకు సాయం అందించే వేదికగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పీ4 కార్యక్రమం అమలుకు అనుగుణంగా ప్రజెంటేషన్ ఉంటుంది. జిల్లాకు నాయకత్వం వహించే జిల్లా కలెక్టర్ల అంతిమ లక్ష్యం ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కావాలి. బిల్ గేట్స్ మాటల్లో చెప్పాలంటే ఇతరులను ఎవరైతే శక్తివంతంగా తీర్చిదిద్దే వారే తదుపరి శతాబ్దపు నాయకులు..

**పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో పాలన కొనసాగుతోంది...**

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో తమ పాలన కొనసాగిస్తున్నారు. ఆ లక్ష్యంతోనే ప్రస్తుతం మూడో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నారు. గత పాలకులు కేవలం విధ్వంసం శ్రీకారం చుట్టడానికే జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ఒకే ఒక్కసారి నిర్వహించారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలే సాధన లక్ష్యంగా రాష్ట్ర



స్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయం పనిచేస్తోందని, అదే తరహాలో జిల్లా స్థాయి సిఎంఓలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎంతో శక్తివంతంగా పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలు ఆశయాలు నెరవేర్చడానికి, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి అనుగుణంగా శక్తివంతమైన డెలివరీ మెకానిజంతో కలెక్టర్లు పనిచేసేందుకు అనుగుణంగా నూతన ఫార్మాట్లను రూపొందించారు. తదనుగుణంగా కలెక్టర్ పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు.

**పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తే లక్ష్యాలు అందుకోగలం**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యాల సాధనకు కలెక్టర్లకు సీఎం తగిన దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. అదే విధంగా ఆయా పథకాలు, కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ రెండు రోజుల సమావేశంలో కృషి చేస్తామని విజయానంద్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లాల వారీగా జిల్లా కార్యాచరణ ప్రణాళికల గురించి కలెక్టర్లు ప్రెజెంటేషన్ ఇస్తారని సిఎస్ చెప్పారు.అదే విధంగా వాట్సాప్ గవర్నెన్స్,గ్రీవియెన్స్ రిడ్రస్సల్ విధానం, భూ సంబంధిత అంశాలు,సమ్మర్ కార్యాచరణ ప్రణాళికపై చర్చ ఉంటుందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని, ఆ లక్ష్య సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంబించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు.


ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు, డిజిపి హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఏలూరు'కు రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయండి

◆ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక సమర్పించిన ఎంపీ మహేష్ కుమార్

**ఏలూరు, మహానాడు:**
ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి కీలకమైన రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు మంగళవారం అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక సమర్పించారు. భద్రాచలం - కోవ్వూరు బ్రాడ్ గేజ్ లైన్ (సత్తుపల్లి మార్గంగా) నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని.. గుడివాడ జంక్షన్ - నూజివీడు - మధిర కొత్త రైల్వే లైన్ (నూజివీడు పట్టణం, విస్సన్నపేట మార్గంగా) నిర్మాణం.. నూజివీడు రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధుల విడుదల - ముఖ్యంగా ప్రయాణీకుల నిరీక్షణ గదులు, మండపాలు, మరుగుదొడ్లు, ఎత్తు లిఫ్టులు, కూర్చునే బెంచీలు మరియు 24 గంటల టికెటింగ్ కౌంటర్ ఏర్పాటు..



ఏలూరు పట్టణంలో ప్రస్తుతం ఉన్న గేట్లు కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఎన్.హెచ్-16 పై రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణం..
ప్రధాన రైల్వే స్టేషన్లలో కోవిడ్ సమయంలో ఉన్న రైళ్ల హాల్ట్‌లను పునరు ద్ధరించడం, ముఖ్యంగా పల్లేవాడ హాల్ట్, నూజివీడు స్టేషన్‌లకు మరింత ఎక్కువ స్టాప్‌లను కేటాయించాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

అదే విధంగా అమృత్ భారత్‌స్టేషన్ ప్రాజెక్ట్ కింద ఆంధ్రప్రదేశ్‌లో 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధికి ఎంపిక చేసి, వీటి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే రైల్వే వ్యవస్థ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, ఏలూరు వ్యవసాయ కేంద్రంగా ఉన్న దృష్ట్యా రవాణా సౌకర్యాలు మెరుగుపడితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో త్వరగా మార్కెట్‌కు తరలించి గిట్టుబాటు ధర పొందడానికి వీలుందని ఎంపీ మహేష్ కుమార్ వివరించారు.

## 'నరేగా'తో చెక్ డ్యామ్‌లన్నీ మరమ్మతు చేయండి

◆ అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, మహానాడు:**
ఈ వేసవిలోపే రాష్ట్రంలోని అన్ని చెక్ డ్యామ్‌లను రిపేర్లు పూర్తి చేసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా నరేగా పథకంపై అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పైన ఆయన మాట్లాడారు. అటవీశాఖ కూడా నరేగా పథకం వినియోగించుకుని పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలని కోరారు. కలెక్టర్లు ఈ పథకం అమలుపైన దృష్టి సారించి ప్రజలకు సాధ్యమైనంత ఎక్కువ పని రోజులు కల్పించాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ నరేగా పథకం సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఈ వేసవి కాలం చాలా కీలకమైందన్నారు.

గ్రామాల్లో ప్రజలు పనుల కోసం వలసలు వెళ్లకుండా నిరోధించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సాధ్యమైనంత ఎక్కువ పని రోజులు ప్రజలకు ఈ పథకంలో కల్పించి వారు ఇతర ప్రాంతాలకు వసల పోకుండా నిరోధించాలన్నారు. నరేగాకు నిధుల కొరత లేదని, ఆయా గ్రామాల్లో తగినన్ని పనులు గుర్తించేలా స్థానిక యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలన్నారు. గత ఏడదితో పోల్చితే ఈ ఏడాది నరేగాలో పనులు పురోగతి సాధించిందని వివరించారు. అన్ని పంచాయతీల్లో పనులు ఆరంభించారని, ఎక్కడైనా ఇంకా పనులు ప్రారంభని పంచాయతీలుంటే గుర్తించి అక్కడ కూడా నరేగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో నరేగా ద్వారా నాలుగు వేల కిలోమీటర్ల రహదార్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 1.55 లక్షల పంట కుంటలు తవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. అలాగే 20లక్షల హౌస్ హెూల్డ్ కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేయబోతున్నట్టు వివరించారు. పల్లె పుష్కరిణి కార్యక్రమం కింద 1000 చెరువులను అభివృద్ధి చేయబోతున్నట్టు చెప్పారు. అటవీ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు నరేగా కింద పనులు కల్పించలేమనే అపోహ కొంతమంది అధికారుల్లో ఉన్నట్టు తమకు తెలిసిందని, అటవీ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కూడా నరేగా కింద పనులు కల్పించవచ్చని, కలెక్టర్లు దీనిపైన దృష్టి పెట్టాలని కోరారు.



## భూ సమస్య సున్నితమైనది.. దాన్ని క్లిష్టతరం చేయకండి

◆ కలెక్టర్‌లను కోరిన సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:** సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడో విడత జిల్లా కలెక్టర్ల సమావేశం లో భాగంగా రెవెన్యూ సమస్యలు- పరిష్కార మార్గాలపై సీఎం మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలనేది ప్రభుత్వం ఎజెండా అన్నారు. రాబోయే అయిదేళ్ళలో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇది వరకే లబ్ధి పొందిన వారి అభిప్రాయాలను సేకరించి వారు కోరిన విధంగా ఇంటి పట్టాలను కాని, దానికి సంబంధించిన ఆర్థిక వనరులను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు. టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు అన్ని విధాలా లబ్ధి చేకూర్చే మార్గాలను ఆలోచించాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి కాని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మార్గాలు వెతకాలి కాని సమస్యలను క్లిష్టతరం చేయొద్దని జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. భూమి అనేది ప్రజలకు సంబంధించిన సున్నితమైన అంశమని దాన్ని క్లిష్టతరం చేసి ప్రజల తిరస్కారానికి గురికావద్దు అని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ లో ల్యాండ్ రికార్డులు చాలా వరకు సరళంగా ఉండేవని గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, రికార్డులను తారుమారు చేయడం వల్ల సమస్యలు ఉత్పన్నం అయ్యాయన్నారు.

కేవలం భూ సంబంధిత సమస్యలు మాత్రమే 60 నుంచి 70 శాతం ఉన్నాయని సీఎం అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ఈ విధంగా రెవెన్యూ సమస్యలు ఉత్పన్నం అవడానికి గల కారణాలు ఏంటి అని అధికారులను ప్రశ్నించారు. త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాల వారీగా సంబంధిత కలెక్టర్లు, అధికారులు భూ సమస్యలు పరిష్కార ప్రక్రియ ఏ విధంగా చేపడుతున్నారో అడిగి తెలుసుకోవడంతో పాటు భూ సమస్యల పరిష్కారానికి పలు జిల్లాల కలెక్టర్ల నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఒక నిర్దిష్ట కాలపరిమితిని నిర్దేశించుకుని ఆ వ్యవధిలో వీలైనంత వరకు సమస్యలకు పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.

## పట్టణాల్లో మంచినీటి సమస్య తలెత్తనీయొద్దు

◆ నీటి సరఫరాలపై గ్రీవెన్స్ సెల్
◆ అన్ని బోర్లు పనిచేసేలా చర్యలు
◆ మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో నీటిసరఫరాపై కలెక్టర్లు దృష్టి పెట్టాలి
◆ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొ రేషన్లలో ఎక్కడా కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా అన్నిరకాల ఏర్పాట్లు చేశామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్లు, మున్సిపాలిటీలు, నగరాల్లో మంచినీటి సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన పట్టణ ప్రాంతాల్లో వేసవిలో మంచినీటి సరఫరాకు సంబంధించి తీసుకుంటున్నచర్యల గురించి వివరించారు. రాష్ట్రంలోని మొత్తం 123 యూఎల్‌బీల్లో కేవలం మూడు చోట్ల మాత్రమే మూడు రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా చేస్తున్నామని అక్కడ కూడా పరిస్థితి మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.



పట్టణ ప్రాంతాల్లోని అన్ని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నీళ్లతో నింపుతున్నామని, ఎక్కడైనా మంచినీటి సమస్యలు తలెత్తితే అవసరమైన చోట్ల అద్దె వాహనాల ద్వారా కూడా నీళ్లు సరఫరా చేస్తామ న్నారు. వేసవిలో ఎక్కడా కూడా పట్టణ ప్రాంత ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. యుఎల్బీ స్థాయిలో వాటర్ సప్లై గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని ప్రజలు తమకు ఎక్కడైనా మంచినీటి సమస్యలు తలెత్తితే అక్కడ ఆ సమస్య తక్షణం పరిష్కించేలా ఏర్పాట్లు చేశామని, క్షేత్రస్థాయిలో ఆ విధంగా యంత్రాంగం పనిచేసేలా జిల్లా కలెక్టర్లు సహకరించా లన్నారు. 2028కల్లా పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీరు అందించాలన్నది ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని, ఈ లక్ష్య సాధనకు జిల్లా కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రూ.17,573 కోట్ల వ్యయంతో వివిధ పథకాల రూపంలో దీనికోసం పనులు జరుగుతున్నాయని, ఈ పనులు వేగవంతం చేసేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.

**పంచాయతీల్లో నీటి సమస్య రాకుండా ఏర్పాట్లు : శశిభూషణ్**

పంచాయతీల్లో కూడా మంచినీటి సమస్యలు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. కరవు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పంచాయతీల్లో బోరు పంపులు అన్నీ పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 26 జిల్లాల్లోని పంచాయతీల్లో 1,47,188 హ్యాండ్ పంపులున్నాయని వీటిలో కేవలం 693 మాత్రమే పనిచేయడం లేదని వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేస్తున్నామని తెలిపారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 26, మార్చి 2025 ‖

# పనిమంతుడు 'పెమ్మసాని'!

- 'గుంటూరు పార్లమెంటు'కు వరుస వంతెనలు మంజూరు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ. 1263.79 కోట్లను సేకరించిన ఎంపీ
- నంబూరు - మంగళగిరి వద్ద ఆర్వోబీ మంజూరు
- 4 వరుసల ఆర్వోబీకి రూ. 129.18 కోట్ల కేటాయింపు
- ఖర్చులను పూర్తిగా భరించనున్న కేంద్ర ప్రభుత్వం
- ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి దోహదపడనున్న ఆర్వోబీ
- మంత్రి లోకేష్ ప్రతిపాదనను మంజూరు చేయించిన పెమ్మసాని
- పెమ్మసాని తీసుకొచ్చిన ఐదో వంతెనగా గుర్తింపు

**గుంటూరు, మహానాడు:** "భారతదేశాన్ని గుంటూరు వైపు తలతిప్పి చూసేలా చేస్తా.. దేశంలో నా గుంటూరు పార్లమెంటును నెంబర్ వన్ గా మారుస్తా" అని చెప్పిన పెమ్మసాని మాట అక్షర సత్యంగా నిలుస్తోంది. ఒక్కోనెల ఒక్కో నూతన ఆర్వోబీతో, రహదారులతో పెమ్మసాని గుంటూరు పార్లమెంటులో నిధుల వర్షం కురిపిస్తున్నారు. తొమ్మిది నెలల కాలంలో వరుసగా ఐదో ఆర్వోబీని మంజూరు చేయించిన పెమ్మసాని గుంటూరు పాలిట అపర భగీరథునిగా కీర్తి గడిస్తున్నారు. విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనలను కేంద్ర స్థాయిలో పెమ్మసాని పరుగులు పెట్టిస్తున్నారు. ఫలితంగా రైల్వే లెవెల్ క్రాసింగ్ నెంబర్ – 14 ను రూ.129.18 కోట్ల నిధులతో నాలుగు వరుసల ఆర్వోబీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మంగళవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచ స్థాయి రాజధాని రూపుదిద్దుకోనున్న క్రమంలో ఈ ఆర్ఓబి ప్రాధాన్యత సంతరించుకోనుంది.

## కేంద్రం పచ్చ జెండా

2024, జూన్ లో అధికారంలోకి వచ్చింది మొదలు పార్లమెంట్, రాష్ట్ర అభివృద్ధిపై అటు మంత్రి నారా లోకేష్, ఇటు పెమ్మసాని పట్టువదలని విక్రమార్కుల్లా పనిచేస్తున్నారు. కేంద్రం నుంచి సాధ్యమైనంత స్థాయిలో నిధుల సమీకరణ ను చేపడుతూ, అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు ప్రణాళికలు రచిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే నంబూరు మంగళగిరి ఎల్. సి (రైల్వే లెవెల్ క్రాసింగ్) నెంబర్ – 14 వద్ద ఆర్వోబీ మంజూరుకు ఇరువురు నాయకులు సంయుక్తంగా కలిసి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అధికారులను పరుగులు పెట్టించారు. అలాగే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కూడా తమ సమస్యలను వివరిస్తూ ఆ ఆర్వోబీ కోసం అనేక సార్లు పెమ్మసాని కి వివరించారు. దీంతో పెమ్మసాని చేసిన ప్రయత్నానికి స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంగళగిరి – నిడమర్రు గ్రామాల మధ్య సుమారు ఒక కిలోమీటర్ పొడవు నిర్మాణ అంచనాతో, రూ 129.18 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు వరుసల ఆర్వోబీని మంజూరు చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాల మేర గత ఏడాది ఆగస్టులో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవికి పెమ్మసాని లేఖ రాశారు. అనంతరం అశ్విని వైష్ణవ్ తో పాటు సహాయ మంత్రి సోమన్నతో పలుమార్లు చర్చలు, సంప్రదింపులు జరిపిన పెమ్మసాని ఎట్టకేలకు ఆ ఆర్వోబీని మంజూరు చేయించుకోవడంలో సఫలీకృతుల య్యారు. అడ్డంకులను అధిగమిస్తూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎల్సి నెంబర్ 14 వద్ద ఆర్వోబీని మంజూరు చేయించగలిగారు.

## ఉపయోగాలు

గుంటూరు – విజయవాడ జాతీయ రహదారి నుంచి అమరావతి సచివాలయానికి చేరుకునేందుకు ప్రస్తుతం తుళ్లూరు – మంగళగిరి రహదారి, కృష్ణానది కరకట్ట రోడ్డు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. తాజాగా మంజూరైన ఈ ఆర్వోబీ ఆయా ప్రాంతాలకు ప్రధాన రహదారి, రవాణా మార్గంగా అందుబాటులోకి రానుంది. గుంటూరు – విజయవాడ సెక్షన్ ఎల్ .సి నెంబర్ – 14 వద్ద రైల్వే గేటు వల్ల ఏర్పడే ట్రాఫిక్ ఇబ్బందులకు ఈ ఆర్ఓబి రాబోయే రోజులో స్వస్తి పలకనుంది. రాజధాని నిర్మాణానికి కేంద్రం రూ. 15 వేల కోట్లు మంజూరు చేసిన విషయం విదితమే. ఈ నిర్మాణాల నేపథ్యంలో రూపుదిద్దుకోనున్న నిర్మాణాల రీత్యా రవాణా మార్గాలకు ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి కీలకం కానుంది. ఈ మార్గం



మీదుగా పెదపరిమి, నీరుకొండ, నిడమర్రు, తాడికొండ గ్రామాలతో పాటు ఎస్.ఆర్.ఎం, విట్ యూనివర్సిటీలకు ప్రయాణించే వేలాదిమంది ప్రజలు, విద్యార్థుల రాకపోకలకు కూడా సులభతరం కానుంది.

## రూ.1263.79 కోట్లు తెచ్చిన పెమ్మసాని

కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొమ్మిది నెలల కాలంలోనే డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏకంగా రూ. 1263.79 కోట్లను రాష్ట్రానికి గుంటూరు, పార్లమెంటుకు కలిపి తీసుకురాగలిగారు. అందులో గుంటూరు పార్లమెంటుకు రూ 955.88 కోట్లను తేగలిగారు. కేంద్రం నుంచి మంజూరు చేయించిన ఆర్వోబీలు రహదారుల నిర్మాణం నిమిత్తం రూ 635.88 కోట్లను పలు కేంద్ర ప్రభుత్వ శాఖల ద్వారా పెమ్మసాని గుంటూరు పార్లమెంటు అభివృద్ధి నిమిత్తం సేకరించగలిగారు. అలాగే గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, విస్తరణ నిమిత్తం రూ. 400 కోట్లను ఇటీవలే 2025 – 26 రాష్ట్ర బడ్జెట్ ద్వారా పెమ్మసాని కేటాయింప చేసుకోవడంలో సఫలీకృతులయ్యారు.

పార్లమెంటు పరిధిలో పెమ్మసాని నిన్నటి వరకు నాలుగు ఆర్వోబీలను మంజూరు చేయించారు. అందులో శంకర్ విలాస్, గడ్డిపాడు (ఇన్నర్ రింగ్ రోడ్డు), పెదపలకలూరు – పేరేచర్ల, నందివెలుగు ఆర్వోబీలకు నిధులను కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు. అయితే ఆ నాలుగు ఆర్వోబిల్లో మూడు వంతెనలు టెండర్ దశలో ఉన్నాయి.

మిగిలిన వంతెనతో పాటు ఎల్సీ నెంబర్ – 14 కూడా త్వరలో టెండర్లకు వెళ్ళబోతుంది. అలాగే గండికోట అభివృద్ధికి రూ. 77.91 కోట్లు, ప్రత్తిపాడు లో నిర్మించబోతున్న వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రికి మరో రూ. 150 కోట్ల నిధులను కలిపితే దాదాపు రూ. 1,250 కోట్లకు పైగా నిధులను ఆయన సేకరించి రికార్డు నెలకొల్పుతున్నారు.

## ప్రత్యేక ధన్యవాదాలు

ఈ సందర్భంగా ఆర్వోబీ మంజూరుకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవికి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి, సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు పెమ్మసాని తన మనస్ఫూర్తి ధన్యవాదాలు తెలిపారు.

# పశువుల కడుపు మాడ్చకండి!

- సరైన వేళకు దాణా, మంచినీటి సౌకర్యం కల్పించండి
- వేసవిలో పశు సంపదకు నీరు, మేతపై పక్కా ప్రణాళిక అవసరం
- కూటమి పాలనలో పాడి పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యం
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:** 2024 హాటెస్ట్ సంవత్సరంగా నమోదైందని.. ప్రస్తుత ఉష్ణోగ్రత గణాంకాలను విశ్లేషిస్తే ఈ ఏడాది అంతకంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎక్కడా పశువుల మేతకు, మంచినీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటికే 9,044 నీటి తొట్టెలు ఏర్పాటు చేశాం. మరో 15 రోజుల్లో మరో 12,138 తొట్టెల ఏర్పాటు పూర్తిచేయాలి.

ఇందుకు కలెక్టర్లు చొరవ చూపాలని కలెక్టర్‌ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆయన ఇంకా, ఏమన్నారంటే.. తడి దాణా, పొడి దాణా లభ్యత, లోటు ఏమైనా ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలి. మేత విషయంలో క్వాంటిటీతో పాటు క్వాలిటీ, పోషకాలపై దృష్టిసారించాలి.

గ్రామీణ ప్రాంతాలలో సర్క్యులర్ ఏకానమీకి అత్యాధునిక నమూనాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా స్వయం సహాయక సంఘాలను పాడి పరిశ్రమకు అనుసంధానించాలి. స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా పచ్చి మేత పెంపకానికి చర్యలు తీసుకోవాలి. తొలి దశలో ప్రతి జిల్లాలో కనీసం పదివేల ఎకరాల్లో పచ్చి మేత పెంపకానికి చొరవ చూపాలి. ఈ మేతను రాయితీపై రైతులకు అందించడం వల్ల సంపద సృష్టి వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. బీపీఎల్ కుటుంబాలకు ఆదాయంతో పాటు మహిళా ఆర్థిక సాధికారతకు దోహదం చేస్తుంది. నేపియర్ గడ్డి పశువుల మేతకు ఉపయోగపడటంతో



పాటు బయో ఫ్యూయల్ తయారీకి కూడా ఉపయోగపడుతోంది. దీనిపైనా దృష్టి సారించాల్సిన అవసరముంది.

వివిధ అంశాలను విశ్లేషించి గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి వినూత్న విధానాలను అనుసరించడంలో క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలి. అధిక ఆదాయాలు.. తద్వారా పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా చేయడంలో కీలకమైన పాడి పరిశ్రమకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది.. డెయిరీ – డ్వాక్రా అనుసంధానంతో మంచి ఫలితాలు ఉంటాయి.

# 'అమరావతి'కి ప్రజల సొమ్ము ఖర్చు చేయడం లేదు

- వరల్డ్ బ్యాంక్.. ఏడీబీ నుంచి రుణాలు తీసుకున్నాం
- ల్యాండ్ వాల్యూ పెరిగాక అప్పు తీర్చుతాం
- మంత్రి నారాయణ స్పష్టీకరణ

**అమరావతి, మహానాడు:** ఏపీ రాజధాని అమరావతిలో మంత్రి నారాయణ మంగళవారం పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యాయి. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని మంత్రి



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరం. ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. రూ. 43 వేల కోట్లకు గత ప్రభుత్వం లో టెండర్లు పిలిచాం. అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయి.

కానీ, గత ప్రభుత్వం ఇదేమి పట్టించుకోలేదు.. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయి. ఐఐటీ మద్రాస్ ను పిలిచి



బిల్డింగ్ నాణ్యత పరిశీలించి, కాంట్రాక్టర్లు తో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించాం. 90 శాతం పనులు టెండర్లు కంప్లీట్ అయ్యాయి. మొదట క్లీనింగ్ తో పనులు మొదలు అయ్యాయి.

ఇవాళ సెక్రెటరీ.. ప్రిన్సిపాల్ సెక్రెటరీ బంగళాలు పరిశీలించాం. 186 బంగాళాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులు లకు వస్తున్నాయి. గెజిటెడ్ అధికారులకు 1440, ఎన్జీవో లకు1995 నిర్మాణాలు వస్తున్నాయి. హై కోర్ట్ 16.85 లక్షల చదరవు అడుగులు వస్తుంది. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తు లో వస్తుంది. 15 రోజుల్లో కాంట్రాక్టర్ల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.

ప్రజలపై ఒక పైసా భారం లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుంది. వరల్డ్ బ్యాంక్.. ఏడీబీ నుంచి రుణాలు తీసుకున్నాం. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత అప్పు తీర్చుతాం. ప్రజల డబ్బు వేస్ట్ చేస్తున్నారు అని ప్రతిపక్షం చెబుతోంది. ఇది కరెక్ట్ కాదు.

# క్రీడలతో అత్యున్నత గౌరవం

- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

**విజయవాడ, మహానాడు:** క్రీడల్లో అత్యుత్తమంగా రాణించే క్రీడాకారులందరికీ ప్రపంచంలోనే అత్యున్నత గౌరవం దక్కుతుందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ సైన్స్ డిపార్టుమెంట్లు సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన




50వ క్రీడా వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి ఆయన ప్రసంగించారు.

క్రమశిక్షణ కలిగిన విద్యాసంస్థగా పి.బి.సిద్ధార్థ కళాశాల ప్రసిద్ధి చెందిందని, స్పోర్ట్స్ కోటా కింద 25 ఫ్రీ సీట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. క్రీడలకు కళాశాల యాజమాన్యం ఇస్తున్న ప్రాధాన్యం, ప్రోత్సాహం ఎనలేనిదని కొనియాడారు. క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న సిద్ధార్థ విద్యాసంస్థను మిగిలిన కళాశాలలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా క్రీడాకారులకు గెలుపోటములు సర్వసాధారణమని, క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలని వివరించారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. క్రీడా ప్రోత్సాహకాల పెంపు, స్పోర్ట్స్ కోటా 2 శాతం నుంచి 3 శాతానికి పెంచిన ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు.

జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారులకు యూనిఫాం ఉద్యోగాల్లో కొలువులకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. అనంతరం ప్రత్యేక ఆహ్వానితులైన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి తరిమి సూర్యచరిష్మా మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం కష్టమైనప్పటికీ ఇష్టంగా భావించి ముందుకెళ్తే విజయం సాధ్యమన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ మాట్లాడుతూ క్రీడల్లో ప్రాక్టీస్ అనేది అనునిత్య ప్రక్రియన్నారు. తద్వారా క్రీడాకారులకు క్రమశిక్షణ అలవడటంతోపాటు గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు.

అనంతరం ఆయన చేతుల మీదుగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సందర్భంగా శాప్ ఛైర్మన్‌కు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేస్తూ దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఎమ్.రాజయ్య, సిద్ధార్థ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెచ్‌ఓడీ టి.వి.బాలకృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శాప్ ఛైర్మన్‌ను కలిసిన జూడో క్రీడాకారులు

విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవినాయుడుని జూడో క్రీడాకారులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ ఈనెల 15,16వ తేదీల్లో జరిగిన స్టేట్ మీట్‌లో ప్రతిభ కనబరిచి జూనియర్ నేషనల్ పోటీలకు ఎంపిక య్యామన్నారు. ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకూ డెహ్రాడూన్‌లో జరిగే జూడో జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ ఏపీకి అత్యధిక పతకాలు సాధించిపెట్టాలని బాలబాలికల టీమ్‌లను ప్రోత్సహించారు.

# ఇఫ్తార్ విందులు కాదు-ముస్లిం మైనార్టీ హక్కులు కాపాడండి

- వక్స్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఏపీ అసెంబ్లీలో తీర్మానించండి
- షేక్ సైదా ఏపీసీసీ అధికార ప్రతినిధి



**విజయవాడ:** దేశంలో 20 శాతం పైగా ఉన్న ముస్లిం మైనార్టీ హక్కులను కాలరాస్తూ గత పది సంవత్సరాలుగా దేశంలో పాలన చేస్తున్న బిజెపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ముస్లిం వ్యతిరేక చర్యలను ఖండించ వలసిన సమయం ఆసన్నమైందని పవిత్ర రంజాన్ మాసంలో వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం కాకుండా తిరస్క రించవలసి ఉన్నదని,అలాగే రాష్ట్ర శాసనసభలో వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని నేడు విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర తన భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా అన్నారు.

ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి ముస్లింలు పట్ల ప్రేమ చూపిస్తూ మరోపక్క బీజేపీ ప్రవేశపెట్టిన ముస్లిం నల్ల చట్టాలకు జై కొట్టడం ఏ మాత్రం సమర్థనియం కాదని ఆయన నిశితంగా విమర్శించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆ రాష్ట్ర ముస్లిం సంఘాలు ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు హాజరుకాకుండా బహిష్కరించాలని అలాగే దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ప్రజాస్వామ్య వాదులు గత కొంత కాలంగా వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నా, బిజెపి మంకు పట్టుతో ముస్లిం మైనార్టీలపై విద్వేషం వెళ్లగకుతుందని నిశితంగా విమర్శించారు.

కోట్లాది రూపాయలు విలువైన వక్ఫ్ ఆస్తులను అంబానీలకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్ర పన్నుతున్నదాని ఆయన తీవ్రంగా విమర్శించారు. వక్ఫ్ కమిటీలలో అన్య మతస్తులను ఏ విధంగా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. తిరుపతి, శ్రీశైలం, కనకదుర్గమ్మ దేవాలయ పాలకవర్గాలలో అన్యమతస్తులను రాష్ట్ర ప్రభుత్వ నియమిస్తుందా? అని షేక్ సైదా ప్రశ్నించారు. ఇఫ్తార్ విందులను ముస్లిం మైనార్టీ సంఘాలు లౌకికవాదులు ప్రజాస్వామిక వాదులు బహిష్కరించాలని ఆయన కోరారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పక్షాలను కూడగట్టి బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి చేస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఎండ గట్టుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు వెలుపల బయట పెద్ద ఎత్తున పోరాడుతుందని, అలాగే రాష్ట్రంలో వైఎస్ షర్మిల రెడ్డి గారి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్డీఏ కూటమి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుందని సైదా అన్నారు.

రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ అబ్జర్వర్ షేక్ బాజీ మాట్లాడుతూ దేశంలో మోడీ, అమిత్ షా విధ్వంసకర ఆలోచన విధానంతో ముస్లింలను అణగదొక్కేందుకు పెద్ద ఎత్తున కుట్ర పన్నుతున్నారని రాష్ట్రంలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని ఆయన ఎద్దేవా చేశారు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలని అలాగే రాష్ట్రంలో హజ్ కెళ్లే యాత్రికుల కోసం ఏర్పాటుచేసిన విజయవాడ విమానాశ్రయంలో ఎంబార్కుషన్ సెంటర్ ను ఎత్తివేయడం సమంజసం కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఈ కార్యక్రమంలో శ్రీమతి షేక్ కుర్షిదా, శ్రీ ఎండీహెచ్ఎస్ బేగ్, శ్రీ షేక్ బషీర్, శ్రీ షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో గిరిజన ఎంపీకి అవమానం!

- అరకు కాఫీస్టాల్ ప్రారంభోత్సవంలో వివక్ష
- దీనిపై లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు
- అరకు ఎంపీ తనూజారాణి వెల్లడి

**ఢిల్లీ:** పార్లమెంట్‌లో అరకు కాఫీస్టాల్ ప్రారంభోత్సవానికి స్థానిక పార్లమెంట్ సభ్యురాలిగా తనపట్ల వివక్ష చూపడం, కనీసం ఆహ్వానం లేకపోవడం అత్యంత బాధాకరమని అరకు ఎంపీ డాక్టర్ తనూజారాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఎంపీలు పిల్లి సుభాష్‌చంద్రబోస్, గొల్ల బాబూరావులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటి పార్లమెంట్‌లోనే అణగారిన, వెనుకబడినవర్గాలకు అవమానం జరగడం దారుణమని అన్నారు. గిరిజన ఎంపీనైనందుకే అవమానించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి ఆహ్వానించలేదా అని ప్రశ్నించారు. దీనిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు. ఇంకా ఆమె ఏమన్నారంటే...

అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి ఉంది. అటువంటి కాఫీస్టాల్‌ను పార్లమెంట్‌లో ప్రారంభించే సందర్భంగా కనీసం అరకు ఎంపీగా ఉన్న నాకు ఆహ్వానం వస్తుందని ఆశించాను. అలాగే కనీసం కాఫీగింజలను పండించే పదిమంది గిరిజన రైతులను ఈ కార్యక్రమానికి పిలిస్తే, అద్భుతమైన ఈ కాఫీ రుచుల వెనుక వారి శ్రమ ప్రపంచానికి తెలిసేది. అరకుకే ప్రత్యేకమైన గిరిజన థింసా నృత్యాన్ని కూడా ఈ సందర్భంగా ప్రదర్శించి ఉంటే జాతీయ స్థాయిలో గిరిజన సంస్కృతికి ఒక పరిచయ వేదికగా మారేది.

అరకు అంటే కేవలం కాఫీ మాత్రమే కాదు సహజసిద్ధమైన ఔషధ గుణాలు ఉన్న పసుపు, అరుదైన సుగంధ ద్రవ్యాలు కూడా. ఇవన్నీ పార్లమెంటేరియన్‌లకు పరిచయం చేసే సందర్భంగా ఆ కాఫీస్టాల్ ప్రారంభోత్సవం ఉండేది. కానీ, దీనికి భిన్నంగా కేవలం ఎంపిక చేసుకున్న వారితోనే ఈ స్టాల్‌ను ప్రారంభించారు. కావాలనే స్థానిక ఎంపీగా ఉన్న నాకు ఆహ్వానం లేకుండా చేశారు. దీనిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తున్నాం. అలాగే ప్రధాన మంత్రికి లేఖ రాస్తున్నాం. ఈ వివక్షపై పార్లమెంట్ నుంచి సమాధానం వస్తుందని ఆశిస్తున్నాను.

రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు మాట్లాడుతూ..

పార్లమెంట్‌లో అరకు కాఫీస్టాల్ ప్రారంభోత్సవంకు ఏపీ నుంచి రాష్ట్ర



గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి, ఏపీకి చెందిన కొందరు ఎంపీలను ఆహ్వానించారు. స్టాల్ ప్రారంభించిన తరువాత స్పీకర్ సహా ఎంపీలు కాఫీని సేవించి, దాని రుచిని గురించి ప్రశంసించారు. ఈ సందర్భంలో స్థానిక అరకు ఎంపీని ఎందుకు ఆహ్వానించలేదని ఎవరూ ప్రశ్నించకపోవడం దారుణం. గిరిజన మహిళ కావడం వల్లే ఆమెను అవమానించేందుకు ఆహ్వానించలేదా? వైయస్ఆర్‌సీపీ నుంచి గెలవడం వల్లే పిలవలేదా? పార్లమెంట్‌లోనే ఇటువంటి పరిణామాలు బాధాకరం.

# ఎల్ఆర్ఎస్ నిధులతో వినుకొండలో అభివృద్ధి పనులు

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మున్సిపాలిటీలకు ఎల్ఆర్ఎస్ నిధులు ఇవ్వడం, దానిలో భాగంగా వినుకొండ పట్టణానికి వచ్చిన రూ.3 కోట్ల అభివృద్ధి పనులకు మోక్షం లభిస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అలానే పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆ క్రమంలోనే గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే తీసుకుని వచ్చి జగన్ ప్రభుత్వం పక్కన పెట్టిన వినుకొండ పట్టణం శాశ్వత మంచినీటి పథకం పనులు తిరిగి ప్రారంభించామని, త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చడం కోసం రూ.161 కోట్లు నాడు తీసుకుని వస్తే జగన్ ప్రభుత్వంలో దానిని కనీసం పట్టించుకోలేదన్నారు. వినుకొండ పురపాలక సంఘం పరిధిలోని 23, 31, 32 వార్డుల్లో రూ.1.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంగళవారంఆయన శంకుస్థాపన చేశారు.



కృష్ణుడి నగర్, తారకరామ నగర్, రెడ్డి నగర్, కోట్నాల్సా బజార్‌లో సీసీ రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. శిలాఫలకాలు ఆవిష్కరించి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం వినుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేసిందని, పురపాలక శాఖ మంత్రి నారాయణ సహకారంతో వినుకొండ పట్టణానికి రూ.3 కోట్ల నిధులు తీసుకువచ్చామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, పట్టణ అధ్యక్షులు ఆయబ్ ఖాన్, 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, పీవీ సురేష్ బాబు, కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు లెనిన్ జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిశంకర్ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 26, మార్చి 2025 ‖



## పిఠాపురంలో ఆర్వోబీ నిర్మాణానికి అనుమతి

◆ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడి



**అమరావతి, మహానాడు:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిథ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి పరిపాలనా అనుమతులు ఇచ్చినట్టు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే భద్రత పనుల కింద రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణంలో భాగంగా సేతుబంధన్ – కేంద్ర రోడ్లు మౌలిక సదుపాయాల నిధి పథకం కింద కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో వి–వి సెక్షన్ మీదుగా సామర్లకోట – ఉప్పాడ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు. సామర్లకోట – ఉప్పాడ రోడ్డులోని రైల్వే కి.మీ 640/30–32 వద్ద లెవెల్ క్రాసింగ్ నంబర్ 431 కు బదులుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రెండో దశ పరిపాలనా అనుమతుల కింద రూ. 59.70 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. గత 5 ఏళ్లలో రాష్ట్రంలో కనీస మౌలిక సదుపాయాల కల్పనపై వైసీపీ ప్రభుత్వం ఎక్కడా దృష్టి పెట్టిన దాఖలానే లేదు. దీంతో రాష్ట్రంలోని రహదారులు అత్యంత దారుణంగా మారిపోయాన్నారు.




## ఉపాధి కల్పించే రంగాలను ఎంపిక చేసుకోండి

◆ జిల్లాల ఆదాయంలో అనూహ్య మార్పులపై కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం

**అమరావతి, మహానాడు:** మూడో కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాల మధ్య తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2022–23 సంవత్సరానికి సత్యసాయి జిల్లాలో తలసరి ఆదాయం 2,19,234 రూపాయలు, అనంతపురం జిల్లాలో 2,33,521 రూపాయలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1,93,763 రూపాయలుగా నమోదైంది. సాధారణంగా అనంతపురం జిల్లా కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరిగణించబడుతుంది. అయితే, కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుందని భావిస్తారు.

ఉద్యానవన రంగంలో సాధించిన అభివృద్ధి కారణంగా అనంతపురం జిల్లాలు తలసరి ఆదాయంలో వృద్ధిని సాధించింది. తలసరి ఆదాయంలో ముందున్న జిల్లాలలోని ఉత్తమ విధానాలను వెనుకబడిన జిల్లాలలో కూడా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, పశుసంవర్ధక రంగం అధిక ఆదాయాన్ని అందిస్తూ, ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తోందని, ఆ తర్వాత ఉద్యానవన, తయారీ రంగాలు ఉన్నాయని, ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

## ఏసీబీ వలలో పిఠాపురం రూరల్ ఎస్ఐ!



**పిఠాపురం, మహానాడు:** పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్ వద్ద నుండి 20,000 లంచం తీసుకుంటూ ఎస్సై గుణశేఖర్, పర్సనల్ డ్రైవర్ శివ ఏసీబీకి దొరికిపోయారు. కేసు నమోదు చేసి, ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## మా కుమార్తెను లేడీ అఘోరీ పట్టుకుపోయారు!

◆ పోలీసు స్టేషన్‌లో తండ్రి ఫిర్యాదు

**మంగళగిరి, మహానాడు:** కొంతకాలంగా లేడీ అఘోరీగా చలామణి అవుతున్న అల్లూరి శ్రీనివాస్ అనే వ్యక్తి... తన కూతుర్ని మాయమాటలు చెప్పి తీసుకెళ్లి పోయాడని గుంటూరు జిల్లా, మంగళగిరి పట్టణానికి చెందిన తురిమెల్ల కోటయ్య ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కూతురు ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తోందని, నాలుగు నెలల క్రితం లేడీ అఘోరి మంగళగిరి నేషనల్ హైవే మీద ఒంటి మీద బట్టలు లేకుండా హల్చల్ చేస్తుంటే... పోలీస్ వారు ఎవరైనా మహిళలు ఉంటే కొంచెం లేడి అఘోరికి బట్టలు కప్పండి అని చెప్పారన్నారు.



దీంతో మా కూతురు ధైర్యంతో వెళ్లి బట్టలు కప్పిందని కోటయ్య తెలిపారు. అప్పటినుంచి నా కూతురు ఫోన్ నెంబర్ తీసుకొని మాట్లాడున్నాడని, కొంతకాలం గడిచిన తర్వాత మా ఇంటికి కూడా వచ్చి నా కూతుర్ని మాయమాటలతో మోసం చేశారని పేర్కొన్నారు. ఆకుపసరుతో లేపనాలు పూసి, వశీకరణ చేసుకొని అఘోరీల ఆశ్రమానికి యువరాణిని చేస్తారని చెప్పి తన కూతుర్ని పూర్తిగా తనవైపు తిప్పుకున్నాడని కోటయ్య విలపించారు.

## మద్దతు ధర కోసం మిర్చి రైతుల ఆందోళన

**గుంటూరు, మహానాడు:** గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ గుంటూరులోని మిర్చి యార్డ్ ఎదురు సత్తెనపల్లి రోడ్డులో మంగళవారం రైతులు ధర్నా చేశారు. ఈ



సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మాకు ఒరిగేది ఏమీ లేదని, దళారులు– ప్రభుత్వం ఏకమై తమకు గిట్టుబాటు కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మద్దతు ధర కింటాకు 18,000 ఇవ్వాలని రైతుల డిమాండ్ చేశారు. ప్రస్తుతం క్వింటాకు 6000 నుండి 7000 మధ్యలో మాత్రమే లభిస్తుందన్నారు. దీనితో సత్తెనపల్లి హైవే రాకపోకలు నిలిచి పోయాయి. గుంటూరు టు సత్తెనపల్లి రోడ్డు రాకపోకలు తీవ్రఅంతరాయం ఏర్పడింది.

## జరగని లిక్కర్ స్కాంపై టీడీపీ తప్పుడు ప్రచారం

◆ వైయస్సార్‌సీపీ ఎంపీ ఎం.గురుమూర్తి

**తాడేపల్లి, మహానాడు:** అసలు జరగని లిక్కర్ స్కాంపై టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, లోక్‌సభలో టీడీపీ ఎంపీ చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని, కేవలం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే వైయస్సార్‌సీపీపై ఆరోపణలు చేస్తున్నారని వైయస్సార్‌సీపీ తిరుపతి ఎంపీ ఎం.గురుమూర్తి స్పష్టం చేశారు. అసలు వైయస్సార్‌సీపీ హయాంలో ఒక్క డిస్టిలరీకి కూడా అనుమతి ఇవ్వలేదన్న ఆయన, తమ ప్రభుత్వ హయాంలో మద్యం ధరలు పెంచారని, షాపుల సంఖ్య, మద్యం అమ్మకం వేళలు తగ్గించారన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. నిజానికి రాష్ట్రంలో కొత్తగా 200 బ్రాండ్లను తీసుకొచ్చింది చంద్రబాబు హయాంలోనే అని గుర్తు చేసిన ఆయన, వాస్తవాలను దాచి వైయస్సార్‌సీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. చంద్రబాబు స్కిల్ స్కాంపై పార్లమెంట్‌లో మాట్లాడే దమ్ముందా? అని సవాల్ చేశారు. టీడీపీ ఎంపీలకు ధైర్యం ఉంటే చంద్ర బాబు అందుకున్న ఈడీ, ఐటీ నోటీసులు చర్చిద్దామని సవాల్ చేశారు. పార్లమెంట్‌లో వైయస్సార్‌సీపీ మీద కేవలం బురద జల్లడానికే, చంద్రబాబు తమఎంపీలను ఉపయో గించు కుంటున్నారు. రాష్ట్ర అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో వారి ప్రమేయం శూన్యం. ఇదే విషయం ఈ పార్లమెంట్ సమావేశాల్లో మరోసారి స్పష్టమైందన్నారు.

## చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడల్లా పేపర్ లీకేజీలు

◆ రవిచంద్ర ఆక్షేపణ

**తాడేపల్లి, మహానాడు:** చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడల్లా పరీక్షల నిర్వహణ గందరగోళంగా ఉంటుందని, ప్రశ్నాపత్రాలు లీకవుతాయని, మాల్ ప్రాక్టీస్ ఉంటుందని గతంలో పలు సందర్భాల్లో రుజువైందని వైయస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర గుర్తు చేశారు. ఈసారి కూడా చంద్రబాబు సీఎం అయ్యాక గత పది నెలల పాలనలోనూ ఏ మార్పూ కనిపించడం లేదన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. విద్యా శాఖకు సీఎం తనయుడు స్వయంగా మంత్రిగా ఉన్నా, వరసగా జరుగుతున్న పేపర్ లీకేజీల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రవిచంద్ర ఆక్షేపించారు.

పదో తరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. పరీక్షలు మొదలైన నాటి నుంచి రాష్ట్రంలో పలుచోట్ల మాస్ కాపీయింగ్ జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. సోమవారం గణితం పరీక్ష ప్రారంభం కాక మునుపే వాట్సాప్‌లో ప్రశ్నాపత్రం దర్శనమిచ్చింది. వైయస్ఆర్ కడప జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్ష జరుగుతుండగా ప్రశ్నాపత్రాన్ని ఫొటో తీసి వాట్సాప్‌లో వివేకానంద



పాఠశాలకు పంపారు. పరీక్ష ప్రారంభం కాక ముందే ప్రైవేటు విద్యాసంస్థలకు పరీక్ష పేపర్లు చేరుతున్నాయంటే అధికారుల నిర్లక్ష్యం, పరీక్షలు నిర్వహించలేని ప్రభుత్వ అసమర్థత కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని విమర్శించారు.

## రైతుల పట్ల కూటమికి చిత్తశుద్ధి లేదు

◆ మండిపడ్డ బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం, మహానాడు:** రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖ పట్నం క్యాంప్ కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే కూటమి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతాంగాన్ని తక్షణం ఆదుకోవాలని, లేనిపక్షంగా వైయస్ఆర్‌సీపీ నుంచి రైతు పోరును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...



తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడినా రైతులకు కడగండ్లు తప్పడం లేదు. కరువు, లేదంటే అతివృష్టి, గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి పరిణామాలను రైతులు చవిచూస్తున్నారు. దీనికి తగట్టుగా మొదటి నుంచి చంద్రబాబుకు వ్యవసాయం అంటే చిన్నచూపు, వ్యవసాయం దండుగ అన్న భావనే ఉంది. దానికి అద్దం పట్టేలా తాజాగా రాష్ట్రంలో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక ధర్నాలు చేస్తున్నారు. కొనేవారు లేక మిర్చి యార్డుల్లో లక్షల బస్తాల మిర్చీ నిల్వలు పెరుకుపోతున్నాయి. ఇటీవల వైయస్ జగన్ గుంటూరు మిర్చి మార్కెట్‌ను సందర్శించి, వారికి అండగా మాట్లాడారు. వెంటనే సీఎం చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి కేంద్రం ద్వారా కొనుగోళ్ళు చేయిస్తానని ప్రకటించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం తరుపున ఒక్క బస్తా అయినా కొనుగోలు చేశారా? కూటమి ప్రభుత్వ నిర్వాకంకు విసిగిపోయిన మిర్చి రైతులు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదు.

## రైతాంగం గిట్టుబాటు ధరలేక గగ్గోలు పెడుతోంది

◆ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**తాడేపల్లి, మహానాడు:** గిట్టుబాటు ధరలు లేక రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, వారిని తక్షణమే ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆందోళనలకు సిద్ధమయ్యా రన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. రైతుల తరుపున మరోసారి వైఎస్సార్‌సీపీ పోరాడి వారికి అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. అప్పిరెడ్డి ఇంకా ఏమన్నారంటే...

రాష్ట్రంలో రైతాంగం భవిష్యత్ అయోమయంలో పడింది, రైతులు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, ధాన్యం, పత్తి, మినుములు, పొగాకు, మిర్చి ఇలా ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రైతాంగం గగ్గోలు పెడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ గత నెలలో రైతాంగం సమస్యలపై గుంటూరు మిర్చి యార్డ్‌కు వెళ్ళి వారిని పరామర్శించారు. అప్పటివరకూ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు. సీఎం గుంటూరు జిల్లాలోనే ఉంటారు, వ్యవసాయ మంత్రి, మంత్రులు కూడా పట్టించుకోలేదు. కానీ జగన్ పర్యటన తర్వాత హడావుడిగా మిర్చి రైతులను ఆదుకుంటామన్నారు. క్వింటాల్ రూ.11,781 కి కొనుగోలు చేస్తామని చెప్పి 60 రోజులవుతోంది. ఎక్కడైనా ఒక్క మిర్చి టిక్కీ కొనుగోలు చేశారా? అసలు కొనుగోలు విధివిధానాలు కూడా రిలీజ్ చేయలేదే...కానీ ఎల్లో మీడియాలో మాత్రం పుంఖానుపుంఖాలుగా రైతుల ఖాతాల్లో డబ్బులే డబ్బులని రాస్తున్నారు.

## ఎక్కడ అసంతృప్తి ఉందో గుర్తించి, ప్రణాళికలు వేసుకోండి

◆ అక్కడ పరిస్థితులు మెరుగయ్యేలా చర్యలు చేపట్టండి
◆ సేవలపై సంతృప్తి స్థాయి పెరిగే వరకు కృషి చేయాలి
◆ కలెక్టర్లకు సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకుడు హిమాన్షు శుక్లా సూచన

**అమరావతి, మహానాడు:** ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలపై ప్రజల్లో మరింత సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లాల్లో యంత్రాంగం పనిచేయాలని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకుడు హిమాన్షు శుక్లా అన్నారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పీపుల్స్ పెర్సెప్షన్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటం లాంటి అంశాల్లో ఇంకా సంతృప్తి పెరగాల్సిన అవసరముందన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ గతంలోకంటే ప్రస్తుతం మెరుగైందని, అయితే అది మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు.

ఆర్టీసీ సేవలు, ఇసుక లభ్యత, శాంతి భద్రతలు క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ తదితర అంశాలపై ఐవీఆర్ ఎస్ సర్వే ద్వారా సేకరించిన ప్రజా సంతృప్తి స్థాయిపైన ఆయన ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్లందరికీ ఏఏ ప్రాంతంలో ఆయా కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగలేదు, ఎక్కడ ఇంకా మెరుగు పడాల్సి ఉందనే వివరాలు అందజేస్తున్నామని, జిల్లా కలెక్టర్లు ఆయా కార్యక్రమాల అమలులో ఎక్కడ వెనుకబడి ఉన్నామో మదింపు వేసుకుని వాటిని మెరుగుపరచడానికి కృషి చేయాలని కోరారు.



09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 26, మార్చి 2025


## 'రాబిన్‌హుడ్' లాంటి హిలేరియస్ ఫన్ ఉన్న సినిమా - శ్రీలీల



హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిధి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్‌లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా పాత్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. తను తన సొంత ప్రపంచంలో ఉంటుంది. ఈ ప్రపంచమంతా తన చుట్టూనే ఉంటుందని అనుకుంటుంది. ఈ క్యారెక్టర్ చాలా క్యూట్ అండ్ బబ్లీగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.

**మొదట ఈ సినిమాకి రష్మిక గారిని అనుకున్నారు కదా.. తర్వాత మీరు ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

వరుస రిలీజ్ తర్వాత నా ఎడ్యుకేషన్ కోసం కొంత గ్యాప్ తీసుకోవాలని అనుకున్నాను. అలాంటి సమయంలో వెంకి గారు కాల్ చేశారు. నిజానికి రష్మిక గారికి చాలా నచ్చిన క్యారెక్టర్ ఇది. డేట్స్ కుదరకపోవడం వల్ల చేయలేదు. పుష్ప షూటింగ్లో కలిసినప్పుడు ఆల్ ది బెస్ట్ చెప్పారు. నాకు కూడా చాలా నచ్చి చేశాను.

**నితిన్‌తో రెండోసారి కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నితిన్ తో వర్క్ చేయడం చాలా కంఫర్టబుల్ గా ఉంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన ఫ్యామిలీ పర్సన్ లాగా ఉంటారు. సినిమాపై టీమంతా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. మాకు చాలా టైం దొరికింది. చాలా క్వాలిటీతో ఈ సినిమాని ఆడియన్స్ ముసుకు తీసుకొస్తున్నాం. సినిమాని ఆడియన్స్ మంచి హిట్ చేస్తారనే నమ్మకం ఉంది. ఈ సినిమాతో నితిన్ నాది హిట్ పెయిర్ అవుతుందనే నమ్మకం ఉంది.

**వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ ట్రాక్ గురించి?**

వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్ షూట్ చేస్తున్నప్పుడే పడి పడి నవ్వాము. ఇందులో వెన్నెల కిషోర్ కామెడీని చాలా ఎంజాయ్ చేశాను. మా ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ కూడా హిలేరియస్ గా ఉంటాయి. మొన్న సినిమా చూసినప్పుడు కూడా విపరీతంగా ఎంజాయ్ చేశాం. రాజేంద్రప్రసాద్ గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు. ఇందులో కామెడీ అదిరిపోతుంది. ఇంత ఫన్ ఉన్న సినిమాని నా కెరీర్లో ఇప్పటివరకు చేయలేదు. నా కెరీర్లో కంప్లీట్ ఫన్ ఎంటర్‌టైనర్ గా నిలిచే సినిమా ఇది.

**మైత్రి మూవీ మేకర్స్ గురించి?**

నేను మైత్రి ఫ్యామిలీలో ఉన్నానని చెప్పుకోవడం చాలా గర్వంగా ఉంటుంది. వారి బ్యానర్ లో నటించడం చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి ప్రొడ్యూసర్స్. చాలా కంఫర్టబుల్ గా చూసుకుంటారు ఇంట్లో సినిమా చేస్తే ఎలా ఉంటుందో అంత హ్యాపీగా ఉంటుంది.

## విజయ్ హీరోగా 'జన నాయగన్'

దళపతి విజయ్ చివరి సినిమా 'జన నాయగన్' జనవరి 9, 2026న విడుదల కాబోతోందని మేకర్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దళపతి విజయ్ సినీ ప్రయాణానికి నివాళిలా ఈ చిత్రం ఉంటుందని మేకర్లు ఇది వరకు చెప్పేశారు. తాజాగా రిలీజ్ డేట్ ప్రకటించి మరింతగా హైప్ క్రియేట్ చేశారు. దళపతి విజయ్ నటిస్తున్న ఈ జన నాయగన్ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దించుతున్నారు. సంక్రాంతి సందడి మొదలయ్యే కంటే ముందే బాక్సాఫీస్ వద్ద విజయ్ సందడి షురూ కానుంది. కోలీవుడ్‌లో పొంగల్ అంటే విజయ్ సాధించిన రికార్డులు, వసూళ్ల వర్షం అందరికీ గుర్తుకు వస్తుంటుంది. ఇక చివరగా ఇలా సంక్రాంతి బరిలోకి విజయ్ వచ్చి రికార్డులు సునామీని సృష్టించబోతోన్నారని అందరికీ అర్థమై ఉంటుంది.

విజయ్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. స్టైలీష్ లుక్‌లో విజయ్ తన ఫ్యాన్స్‌ను ఇట్టే కట్టిపడేశారు.





## వెంకీతో మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో ఓ చిత్రానికి సన్నాహాలు జరిగిన సంగతి తెలిసిందే. చిరంజీవికి వెంకీ స్టోరి వినిపించడం నచ్చడంతో ఆయన ఒకే చేయడం జరిగింది. దీంతో మెగాస్టార్ తదుపరి చిత్రం 157 లేదా 158వ చిత్రం వెంకీదే అవుతుందని వెలుగులోకి వచ్చింది.

అప్పటికి రేసులో అనీల్ రావిపూడి లేదు. శ్రీకాంత్ ఓదెల కూడా లేదు. అయితే వాళ్లిద్దరు ఎంటర్ అయిన తర్వాత వెంకీ ప్రాజెక్ట్ గురించి మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. 157వ చిత్రంగా అనీల్ చిత్రం పట్టాలెక్కుతుందని...158 గా శ్రీకాంత్ ప్రాజెక్ట్ ఫైనల్ అయింది. మరి వెంకీ పరిస్థితి ఏంటి? అంటే ఆయన నెంబర్ 159 అంటే? అసలు నెంబరే లేదు అన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా వెంకీ కుడుముల రివీల్ చేసారు. ప్రస్తుతం వెంకీ కుడుమల నితిన్ హీరోగా 'రాబిన్ హుడ్' చిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఈ నెల 28న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగానే మెగా ప్రాజెక్ట్ గురించిన విషయాలు పంచుకున్నారు. 'భీష్మ తర్వాత చిరంజీవితో తీయాలని ఓ కథ రాసాను. కథా ఆలోచన గురించి ఆయనకి చెప్పినప్పుడు బాగా నచ్చింది. చిరంజీవి అభిమానిని నేను. దీంతో ఆయనతో సినిమా అంటే అద్భుతంగా ఉండాలని చాలా అంశాల్ని జోడించి చాలా సమయం తీసుకుని స్క్రిప్ట్ సిద్ధం చేసాను.




## విజయ్ దేవరకొండ చేతుల మీదుగా 'హెూం టౌన్' ట్రైలర్

ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హెూం టౌన్ స్ట్రీమింగ్‌కి రెఢీగా ఉంది. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హెూం టౌన్ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు.

హెూం టౌన్ ట్రైలర్ తనకు బాగా నచ్చిందని చెప్పిన విజయ్..వెబ్ సిరీస్ టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు. హెూం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ ఎమోషన్, ఎంటర్ టైన్ మెంట్ తో ఆకట్టుకుంది. ఉపాధి కోసం సొంతూర్లను వదిలి వచ్చినా, ఆ జ్ఞాపకాలను మాత్రం మర్చిపోలేం. మళ్లీ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసేలా ట్రైలర్ ఉంది. జ్యోతి ఫొటో స్టూడియో జీవనోపాధిగా ఉన్న రాజీవ్ కనకాల.. తన కొడుకు శ్రీకాంత్ (ప్రజ్వల్ యాద్మ)ను విదేశాల్లో చదివించి గొప్ప స్థాయిలో చూడాలనుకుంటాడు. కానీ శ్రీకాంత్ ఫ్రెండ్స్ తో సరదాగా గడిపే ఓ సగటు మధ్య తరగతి కుర్రాడు, అతనికి చదువుల మీద శ్రద్ధ ఉండదు. ఇక్కడే కుటుంబంలో సంఘర్షణ ఏర్పడుతుంది. తండ్రి కోరుకున్నట్లు శ్రీకాంత్ విదేశాల్లో చదివేందుకు ఒప్పుకున్నాడా లేదా, కొడుకును విదేశాల్లో చదివించేందుకు మధ్య తరగతి తండ్రి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అనేది హెూం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు.



## 'బ్యూటీ' భామ నీలఖికి యంగ్ సెన్సేషన్ అవార్డ్

'బ్యూటీ' చిత్రంతో నీలఖి త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఈ సినిమాను గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్ ఫేమ్ వర్ధన్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా నటించారు.నీలఖి తెలుగులోకి పరిచయం కాక ముందే ఒడిశాలో తన సత్తాను చాటుకుంటున్నారు. ఒడిశాలో నెంబర్ వన్ చానెల్ అయిన తరంగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన తరంగ్ సినీ ఉత్సవ్ కార్యక్రమంలో యంగ్ సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ డెబ్యూ ఫీమేల్ కేటగిరీలో నీలఖికి అవార్డు వచ్చింది. ఇక తెలుగులోనూ నీలఖి తన మార్క్ వేసుకుంటారని బ్యూటీ టీం ఎంతో నమ్మకంగా ఉంది. ఇప్పటికే రిలీజ్ చేసిన బ్యూటీ పోస్టర్లు, టీజర్‌లో నీలఖి అందరినీ ఆకట్టుకున్నారు. ఎమోషన్స్ పండించడంలోనూ నీలఖి పర్ఫామెన్స్ బాగుందని టీం ఇదివరకే చెప్పేసింది. ఇక బ్యూటీ సినిమాతో నీలఖి తెలుగులోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారు. త్వరలోనే బ్యూటీ చిత్రం థియేటర్లోకి రానుంది.

వానరా సెల్యులాయిడ్ బ్యానర్ మీద మారుతి టీం ప్రొడక్ట్‌తో కలిసి జీ స్టూడియోస్ సమర్పిస్తున్న చిత్రం బ్యూటీ. ఈ మూవీకి అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144